Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 143 విశాఖపట్నం, 16 మార్చి 2025 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013765256, 9959867303

ఉక్కుపై పార్లమెంట్‌లో ప్రకటన చేయాలి

సీపీఎం పాటిట్ బ్యూరో సభ్యుడు రాఘవులు డిమాండ్

కూర్మన్నపాలెం, (విశాఖ సమాచారమ్):- విశాఖ ఉక్కు ప్రైవేటీకరించటం లేదని పార్లమెంటులో ప్రకటన చేయాలని సీపీఎం పాటిట్ బ్యూరో సభ్యుడు బీబీ రాఘవులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కూర్మన్నపాలెం కూడలిలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముఖ్య సమస్య అయిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోలేదని ఆయన అన్నారు. ప్యాకేజీ ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోం దని, కానీ వాస్తవంగా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మరింత వేగంగా చేసేం దుకు దోహదపడుతుందని ఆయన వివరించారు.

పార్టీ కార్యవర్గ సభ్యులు లోకనాథం, జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు కె.ఎం. శ్రీనివాస్, ఎం. రామారావు, స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె. అయోధ్యరామ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల గౌరవాన్ని పెంచాలి

తణుకు నాయకులతో సీఎం చంద్రబాబు

తణుకు, (విశాఖ సమాచారమ్):- పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం కార్యకర్తలు, ముఖ్య నాయకులతో స్థానిక నూలి గ్రౌండ్స్‌లో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. "నేను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశమవుతున్నా. దీనివల్ల అందరికీ మెసేజ్ వెళ్తుంది. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు కూడా కార్యకర్తలతో సమావేశం కావాలి. గడచిన ఐదేళ్లలో నాయకులు, కార్యకర్తలు, నాతో సహా అందరూ ఇబ్బంది పడ్డారు. పార్టీ

(మిగతా 2లో)

గుంటూరు మేయర్

మనోహర్ నాయుడు రాజీనామా

మేయర్ కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో మరో ఏడాది పదవీ కాలం ఉండగానే మనోహర్ తన పదవికి రాజీనామా చేశారు.

గుంటూరు: నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. 2021లో వైకాపా నుంచి మనోహర్‌నాయుడు మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం మరో ఏడాది ఉండగానే పదవికి రాజీనామా చేశారు.

గత కొంతకాలంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ మనోహర్ మధ్య వివాదం నెలకొంది. మరో వైపు ఫిబ్రవరిలో జరిగిన గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో.. ఆరు స్థానాల్లో తెదేపా, జనసేన కార్పొరేటర్లు విజయం సాధించారు. వైకాపా నుంచి కార్పొరేటర్లు కూటమిలో చేరడంతో ఆ పార్టీకి పరాజయం తప్పలేదు. ఈనెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనుంది.

214 మంది పాక్ సైనికుల హతం

బలూచ్ తిరుగుబాటుదారుల వెల్లడి

(విశాఖ సమాచారమ్ డెస్క్):- రైలు హైజాక్ ఘటనలో ఆపరేషన్ విజయవంతంగా ముగిసిందని పాక్ ప్రభుత్వం చేసిన ప్రకటనను బలూచ్ తిరుగుబాటు దారులు ఖండించారు. పాకిస్థాన్ లోని పేర్కొనబడిన బలూచ్ మిలిటెంట్లు మంగళవారం ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. తమ రాజకీయ ఖైదీలను విడుదల చేసేందుకు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ఇచ్చిన సమయం ముగియడంతో తమ చెరలో ఉన్న 214 మంది పాక్ సైన్యాన్ని చంపేసామని పేర్కొంది. ఆపరేషన్ ముగిసిందంటూ ఇస్లామాబాద్ ప్రభుత్వం చేసిన ప్రకటనను కూడా ఖండించింది.

'మా రాజకీయ ఖైదీల విడుదలకు పాకిస్థాన్ సైన్యానికి 48 గంటల సమయం ఇచ్చాం. మా చెరలో బందీలుగా ఉన్న వారిని రక్షించుకునేందుకు సైన్యానికి మేము ఇచ్చిన చివరి అవకాశం. కానీ, పాక్ తన మొండితనాన్ని, సైనిక దురహంకారాన్ని ప్రదర్శించింది. ఫలితంగా శత్రు సైన్యానికి చెందిన 214 మందిని మేం హతమార్చాం. బీఎల్ఏ ఎప్పుడూ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే వ్యవహరిస్తుంది. అయితే ఇస్లామాబాద్ సైన్యం తమ సిబ్బందిని కాపాడుకునేందుకు బదులుగా మాతో పోరాడాలని ప్రయత్నించింది. ఫలితంగా బందీలను కోల్పోయింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ బోగీల్లోని బందీలను రక్షించేందుకు పాకిస్థాన్‌లోని ఎస్ఎస్‌జీ కమాండోలు రాగానే మా యోధులు వారిని చుట్టుముట్టి ఫీకర దాడి చేశారు. గంటల పాటు సాగిన ఈ దాడుల్లో పలువురు బందీలను ఉరితీయగా ఎస్ఎస్‌జీ కమాండోలు భారీ ప్రాణనష్టాన్ని చవిచూశారు. మా వాళ్లు చివరి బుల్లెట్ వరకు పోరాడారు.

చనిపోయిన తిరుగుబాటుదారుల మృతదేహాలను చూపించి విజయం సాధించామని ఇస్లామాబాద్ ప్రభుత్వం వాస్తవాలను కూడా కప్పిపుచ్చుతోంది. సైన్యం, ఇంటెలిజెన్స్ బృందం ఉన్నప్పటికీ బందీలను రక్షించుకోవడంలో శత్రు సైన్యం విఫలమైంది. యుద్ధ సూత్రాలకు కట్టుబడి మేం విడుదల చేసిన వారిని కాపాడినట్టు ప్రకటించుకుంటుంది. ఈ యుద్ధం ఇంకా

(మిగతా 2లో)

వైసీపీలో జగన్ ఏకాకిగా మిగిలిపోతారు

- చంద్రంపాలెం హైస్కూల్ ను చక్కదిద్దుతున్నాం
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జగన్మోహన్ రెడ్డిని నమ్మి అవమానాల పాలైన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి తిరుగుబాటు చేస్తే చంద్రబాబుపై ప్రేమ ఎక్కువైందని విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ.3.29 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడారు. జగన్ కు ఆత్మగా ఉంటూ జైలు జీవితాన్ని గడిపిన సాయిరెడ్డి సైతం వైసీపీకి దూరమయ్యారని పేర్కొన్నారు. భారీ వలసలతో ఆ పార్టీలో చివరకు జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగలుతారన్నారు. పనిచేసే ప్రజా ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తున్న వైసీపీ విధానాలు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ పదకొండు స్థానాల నుంచి ఒక స్థానానికి పడిపోతుందని తెలిపారు.

రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు గల చంద్రంపాలెం హైస్కూల్ ను 2014-19లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాసిన, వైసీపీ హయాంలో అభివృద్ధి జరగక పోగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని చెప్పారు. గంజాయి, మాదక ద్రవ్యాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు గ్రూపులు కట్టి పరస్పరం దాడులు చేసుకునే స్థాయికి వెళ్లారని తెలిపారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో తాను అసెంబ్లీలో ఉన్నందున తన కుమారుడు రవితేజను వివరాలు తెలుసుకోవాలని హైస్కూల్ కు పంపానని వివరించారు. పోలీస్, జీవీఎంసీ, విద్యా శాఖ ప్రతినిధులతో పాటు రవితేజ కూడా పాల్గొని సమావేశంలో చర్చించిన వివరాలను తనకు తెలియజేశారని వెల్లడించారు. విజనవ్ స్ సైతం చూడకుండా హెడ్ మాస్టర్ కుర్చీలో రవితేజ కూర్చున్నారని తప్పుడు కథనాలు రాయడం సరి కాదన్నారు. టీచర్లంటే తమకు అపారమైన గౌరవముందని, ఎప్పుడూ హెడ్ మాస్టర్ కుర్చీలో కూర్చోలేదని పేర్కొన్నారు. అధికారుల కుర్చీల్లో కూర్చున్న వారినే నిలదీసిన చరిత్ర వైసీపీ నాయకులదని గంటా విమర్శించారు. చంద్రంపాలెం హైస్కూల్ ను గాడిలో పెట్టి పూర్వ వైభవం తీసుకు వస్తానని చెప్పారు.

మోడల్ నియోజకవర్గంగా భీమిలి

2014 - 19 లో భీమిలి అభివృద్ధికి రూ.4,700 కోట్లు ఖర్చు చేసి నెంబర్ వన్ గా నిలబెట్టానని, ఇప్పుడు కూడా అదే స్థాయిలో అభివృద్ధికి పెద్ద పీట వేసి అదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ పరిధిలో రూ.115 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన చెప్పారు. కొమ్మాదిలో అసంపూర్తిగా ఉన్న కళ్యాణమండపాన్ని వైసీపీ హయాంలో పట్టించుకున్న పాపాన పోలేదని, మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేయడానికి రూ.80 లక్షలు కేటాయించామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, 5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

- రేపటి నుంచి ప్రారంభం
- విశాఖ జిల్లాలో 29,927 మంది విద్యార్థులు సిద్ధం
- హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం
- డీఈవో ప్రేమ్ కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విశాఖ జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయి. పరీక్షల ఏర్పాట్లపై డీఈవో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సర్వాశిక్ష విద్యా పీఠం ఓపెన్ స్కూల్ పరీక్షలు ఈ నెల 17 నుండి 28 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. డీఈవో వెల్లడిరచిన వివరాలు.. విశాఖ జిల్లా నుండి 29,927 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 26,523 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు, 1404 మంది విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్షలకు హాజరవుతున్నారు. 2124 మంది విద్యార్థులు నామేషన్ బ్రేడ్ రాస్తారు. రెగ్యులర్ విద్యార్థులు 15,094 మంది బాలురు, 13,429 మంది బాలికలు హాజరవుతున్నారు. పరీక్షలకు హాజరవుతున్న 265 వికలాంగు

(మిగతా 2లో)

అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జిల్లాలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కొరకు నిర్దేశించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టనున్న రైల్వే, హెచ్.పి.సి.ఎల్, ఇంగేషన్, విద్యుత్, ఐవోసీఎల్, జాతీయ రహదారులు, అంతర్గత రోడ్డు తదితర ప్రాజెక్టులపై జేసీ, డీఆర్వోలతో కలిసి కలెక్టర్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాలంలో అవసరమైన భూములను సేకరించి నివేదించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.22.86 లక్షల జీఎస్టీ చెల్లించాలని నిరుపేద కూలీకి నోటీసులు

విజయవాడ, (విశాఖ సమాచారమ్):- రూ.22 లక్షలకు పైగా జీఎస్టీ చెల్లించాలంటూ నిరుపేద కూలీకి విజయవాడ అధికారులు నోటీసులు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జానపాటి వెంకటేశ్వర్లు రూ.22,86,014 జీఎస్టీ చెల్లించాలని విజయవాడ కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ నోటీసులు జారీ చేశారు.

2022లో భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ పేరిట రూ.1 కోటి మేర గ్రాన్నెట్ వ్యాపారం చేశారని అందుకు సంబంధించిన పన్ను చెల్లించలేదని అందులో ప్రస్తావించారు. ఇటీవల నోటీసు అందుకున్న వెంకటేశ్వర్లు విజయవాడలోని సదరు చిరునామాకు వెళ్లగా అక్కడ భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ పేరిట ఎటువంటి కార్యాలయం లేదని తెలిసింది.

తనకు తెలియకుండా వ్యాపార లైసెన్స్ ఎలా వచ్చిందో అర్థం కావట్లేదని వెంకటేశ్వర్లు వాపోయారు.

వైజాగ్ ఆటో ఎక్స్‌పో ప్రారంభం

విశాఖ సాగర తీరాన వైజాగ్ ఆటో ఎక్స్‌పోను శనివారం సింబియాసిస్ టెక్నాలజీస్ గ్రూప్ చైర్మన్ నరేష్ కుమార్ తదితరులు ప్రారంభించారు. పలు బ్రాండ్ల కార్లు, బైకులు కొలువుతీరాయి.

(మొదటి పేజీ తరువాయిలు)

కార్యకర్తల గౌరవాన్ని పెంచాలి

యంత్రాంగం ఎప్పటికప్పుడు పటిష్ఠంగా ఉండాలి. తెలుగుదేశానికి ఒక పటిష్ఠమైన యంత్రాంగం ఉంది. ఎన్ని ఒడిదొడుకులు, ఇబ్బందులు వచ్చినా తెదేపా ఎప్పుడూ అధైర్య పడలేదు. కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. 41 సంవత్సరాలుగా అసెంబ్లీకి వెళ్ళున్నా ఎప్పటికప్పుడు ప్రజలు నన్ను ఆదరించారు. ఎవరికీ దక్కని గౌరవం పార్టీకి, నాకు దక్కడం నా పూర్వజన్మ పుణ్యం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం పదవి అంటే ఏదో అనుభవించడం కాదు. పార్టీ పరంగా కార్యకర్తల గౌరవాన్ని పెంచాలి. సూపర్ సిక్స్‌లో కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్టు బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే నాయకులు చర్య తీసుకొని ఇవ్వించాలి. ఈ రోజు ఏ పార్టీకి లేని యంత్రాంగం మన సొంతం. రెండేళ్లకోసారి సభ్యత్వ నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం 1.2 కోట్ల మంది సభ్యులు పార్టీకి ఉన్నారు" అని చంద్రబాబు వివరించారు.

214 మంది పాక్ సైనికుల హతం

ముగియలేదు. బలూచ్ యోధులు వివిధ ప్రాంతాల్లో మెరుపుదాడులతో ఆక్రమిత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ ఆపరేషన్‌లో బలూచ్ విజయం సాధించింది' అని మిలిటెంట్ సంస్థ పేర్కొంది. ఇక, హైజాక్ సమయంలో మరణించిన బీఎల్ఏలకు మిలిటెంట్ సంస్థ నివాళులర్పించింది.

పాక్‌లోని క్వెట్టా నుంచి పెషావర్‌కు 440 మంది ప్రయాణికులతో వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ ను బలూచ్ వేర్పాటువాదులు హైజాక్ చేసిన విషయం తెలిసినదే. ఈ ఘటనలో 26 మంది ఐంబీలు మరణించగా.. దాదాపు 33 మంది వేర్పాటువాదులను మట్టుబెట్టి మిగతా ప్రయాణికులు అందరినీ సురక్షితంగా విడిపించామని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది. బలూచ్ మిలిటెంట్లు చంపిన 26 మంది ఐంబీల్లో 18 మంది సైనికులని పాక్ ఆర్మీ కూడా పేర్కొంది. ఇక, ఈ ఆపరేషన్ ముగిసినట్లు ప్రకటన విడుదల చేసింది. అయితే, బలూచ్ మిలిటెంట్లు ఇందుకు విరుద్ధంగా పేర్కొనడం గమనార్హం.

టెన్త్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

విద్యార్థులు సౌలభ్యం కోసం గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణ కోసం 134 సాధారణ కేంద్రాలు గుర్తించారు. వీటిలో 48 ఎ కేటగిరీ కేంద్రాలు, 71 బి కేటగిరీ కేంద్రాలు, 09 సీ కేటగిరీ కేంద్రాలు గుర్తించారు. జిల్లాలో ముందస్తు గుర్తుంచిన సమస్యాత్మక 6 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 134 పరీక్షా కేంద్రాలకు 134 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 134 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు , 1472 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

ఏపీ ఓఎస్ఎస్ టెన్త్ పరీక్షా కేంద్రాలకు 15 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 15 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 40 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చోవడానికి మంచి ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ప్రథమ చికిత్స సిబ్బంది, ఓఆర్ఎస్ సాచెట్లు అందుబాటులో ఉంచారు. హాల్ టికెట్ ఆధారంగా ఆర్టీసీ ఉచితంగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఎలక్ట్రానిక్ వస్తువులు అంటే మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్‌లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్‌లో పోలీసుల శ్రమదానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం అన్న సూత్రాన్ని అనుసరిస్తూ, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, పోలీసులు, కార్యాలయ సిబ్బంది కలసి కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ గారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి వ్యక్తిగత బాధ్యతగా భావించాలని సూచించారు. పోలీసులుగా క్రమశిక్షణతో వ్యవహరించడం మాత్రమే కాకుండా, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా నిజమైన ఆత్మసంతృప్తిని పొందవచ్చని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేగాక, కార్యాలయ ప్రాంగణంలో చెత్త నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డస్ట్ బిన్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు,ఏ.ఓ రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, రమేష్, ఎస్సైలు రమణయ్య, వెంకన్న, అంజిబాబు, విశ్వనాథం మరియు ఫణిదాసు, తదితర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ. 44.65 లక్షలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు హుండీ లెక్కింపు శే 28-10-2024 ది నుండి15-03-2025 ది వరకు మొత్తం 138రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను శనివారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానము ఉత్సవ మండపములో జరిగినది. సదరు లెక్కింపులో నగదుగా 44,65,787/-రూపాయలు , బంగారం 20.500 మిల్లి గ్రాములు వెండి 1 కేజి 925 గ్రాములు వచ్చిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తెలిపారు.సదరు హుండీ లెక్కింపులో ఆలయ సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి వెంపలి రాంబాబు, జిల్లా ఏసీ సుధారాణి, మరియు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్, కార్యాలు నాయకులు, అనకాపల్లి, పర్యవేక్షణలో లెక్కింపు జరిగినది. సదరు హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు శాఖవారు మరియు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- పట్టణంలో ప్రసిద్ధి చెందిన దేవుని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయ ప్రాంగణం నందు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్ సుజాత స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని పెద్దలు చెబుతుంటారు, సాక్షాత్తు కలియుగ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నదానం చేయడం దేవాలయానికే కాక ఈ ప్రాంత ప్రజలు భక్తులు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నదానం అనేది ఎంతో మహత్యం కలిగినదని అన్నారు.. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి టి రాజ సులోచన దేవాలయం ప్రధాన అర్చకులు పులకరం గిరిబాబు ధర్మకర్తలు గోలి మురళి, సిహెచ్ నూకరాజు వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, నిమ్మకాయల తులసి, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రెప్లికాన్ విద్యాసంస్థలో ఆధునిక విద్యా బోధన

డైట్ చైర్మన్ దాడి రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో వారికి చక్కటి శిక్షణ అందించాలని ఉద్దేశంతో రెప్లికాన్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు అయిందని అనకాపల్లి డైట్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అన్నారు. శనివారం స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ సమీపంలో స్నేహ ఆర్కేడ్ లో ఏర్పాటైన రెప్లికాన్ ఐబిటీ సీట్ ఎంసెట్ కోచింగ్ సెంటర్ నూతన బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ సంస్థ ఫౌండర్. డిపిఎన్ రామకృష్ణ, డైరెక్టర్ డి శివ నాయుడు ఉన్నత భావాలతో అనకాపల్లి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక పద్ధతుల్లో ఉత్తమ విద్యా బోధన అందించాలని తపనతో ఈ సంస్థను ప్రారంభించారన్నారు. ఈ చదువుల కోసం హైదరాబాద్ విజయవాడ వంటి ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయన్నారు. అటువంటి పరిస్థితి లేకుండా అనకాపల్లిలో ఈ సమస్య ఏర్పాటు అవ్వడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి ఉన్నత విద్య కోసం ఏర్పాటుచేసిన శివ నాయుడు ప్రసాద్ అభినందనీయులన్నారు. సంస్థ అధినేతలు ప్రసాద్, శివ నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మంచి ప్రతి ఉన్నప్పటికీ ఐబిటి సీట్ ఎంసెట్ వంటి కోర్సులలో నగరాల్లోని కార్పొరేటు విద్యాసంస్థలతో పోటీ పడలేకపోతున్నారన్నారు. విద్యావేత్తల సలహాలతో ఉత్తమ విద్య బోధన చేయాలని అనకాపల్లిలో రెప్లికాన్ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. ఒత్తిడి గాని విద్యావ్యాసాన్ని అనుసరిస్తున్నామని ఆధునిక విద్య బోధన అవలంబిస్తున్నామని ప్రతిభగల ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నామని అన్నారు. ఉత్తమ విద్య సంస్థగా గుర్తింపు తెచ్చుకునేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు వర్చువల్ విధానం లో కూడా క్లాసులు చెప్పించడానికి మంచి ఫ్యాకల్టీ వుందన్నారు. ఈ కార్యక్రమంలో , మద్దాల కృష్ణారావు, కాళ్ల రాజు, ఉపాధ్యాయులు జీవి రమణమూర్తి, కాళ్ల పవన్ సుబ్రమణ్యం, రెడ్డి రమణ కాంట్రీగుల కృష్ణ అప్పారావు, కాళ్ల రాజు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో 'క్లీన్ వేస్ట్, ఈ -వేస్ట్'

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ అటానమస్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "క్లీన్ వేస్ట్, ఈ -వేస్ట్" అనే సామాజిక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, క్లీన్ టెక్నాలజీ ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ ముఖ్య అతిథిగా హాజరై, "ఈ-వేస్ట్ సరైన విధంగా పునర్వినియోగం చేయకపోతే, భవిష్యత్ తరాలకు తీవ్ర ముప్పుగా మారవచ్చు. విద్యార్థులు ఈ విషయంలో ముందుండి మార్గనిర్దేశం చేయాలి" అని అన్నారు.

ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంట రావు మాట్లాడుతూ, "పరిశుభ్రత కార్యక్రమాలు వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను సమాజ సేవలో ముందుకు నడిపిస్తాయి" అని పేర్కొన్నారు.

వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వరరావు మాట్లాడుతూ, "నేటి టెక్నాలజీ ప్రపంచంలో ఈ-వేస్ట్ పెరుగుతోంది. దీన్ని సరిగ్గా నిర్వహించకపోతే భవిష్యత్ లో పెను ముప్పు వాటిల్లుతుంది. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ప్రాముఖ్యత గలవి" అని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. మోహన్ రావు మాట్లాడుతూ, ఈ-వేస్ట్ ను రీసైక్లింగ్ చేయడం ద్వారా కొత్త సాంకేతికతను అభివృద్ధి చేయడం, పర్యావరణానికి మేలు చేయడం సాధ్యమవుతుంది. విద్యార్థులు ఈ దిశగా ఆలోచించాలి" అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో విద్యార్థులు క్యాంపస్ పరిసరాల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించి, ప్లాస్టిక్ మరియు ఈ-వేస్ట్ వినిరోవేతపై అవగాహన కల్పించారు. మురికి పదార్థాలను వేరు చేసి, వాటిని సంగ్రా రీసైక్లింగ్ చేసే పద్ధతులపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు గొప్ప స్ఫూర్తినగా నిలిచింది. "క్లీన్ వేస్ట్, ఈ-వేస్ట్" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలి



అనకాపల్లి/అచ్యుతాపురం) **(విశాఖ సమాచారమ్ బ్యూరో):-** భవిష్యత్ తరాలు కలకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించేలా పరిశుభ్రమైన వాతావరణాన్ని వారికి అందించాలని జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వి. రాజశేఖర్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ఫ్రీ గ్రామంగా ప్రకటించిన అచ్యుతాపురం మండలం ఎం. జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరిషా పి. ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు, విద్యార్థులతో గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేస్తామని, భవిష్యత్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తామని, గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంలో తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో కాలువలలో పూడికి తీత, రోడ్లు శుభ్రంచేసే పనులలో పాల్గొన్నారు. కిరాణా షాపులు, కూరగాయలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగదారులకు ఇవ్వకూడదని, సంచులు తెచ్చుకోవలసినదిగా తెలపాలని సూచించారు. జూట్ సంచులకు ఇంటింటికి పంపిణీచేసి ఇకముందు గ్రామంలో సరుకులు తెచ్చుకొనుటకు సంచులను మాత్రమే వాడాలని అవగాహన కల్పించారు. ప్రజలకు తడి - పొడి చెత్త వేరుచేయడం పై అవగాహన కల్పించారు. కాలువలలో చెత్తను వేయవద్దని, తడిచెత్తను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందికి అందించాలని, పొడిచెత్తను వారానికి ఒకసారి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయల స్టాల్ సందర్శించి, సేంద్రీయ సాగుపై ప్రచారం, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రం సందర్శించి తనిఖీచేసారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సరుకులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు నేర్చుకున్న పాఠాలు, మాటలు విని ఆనందం వ్యక్తంచేసారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తివ్యక్తం చేసారు. బోజనాన్ని రుచికరంగా తయారుచేసిన బోజన నిర్వాహలను అభినందించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో అతిధులు పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వి. రాజశేఖర్ మాట్లాడుతూ నెలలో మూడవ శనివారం ఒక ధీం తో కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రోజు ధీం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కావున గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేదించాలని తెలిపారు. శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులందరు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించుకోవాలని, తడి పొడి చెత్తను పంచాయతీ సిబ్బందికి వేరు చేసి అందించాలన్నారు. చెత్తను వేరుచేయడాని అవసరమైన డస్ట్ బిన్ లను ఇంటింటికి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామ శివారులో గల సంపద తయారీ కేంద్రాన్ని విద్యార్థులతో కలిసి సందర్శించారు. వర్మికంపోస్టు తయారీ ప్రక్రియలో పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోజెక్టు డైరెక్టర కె. శచీదేవి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో అర్గినేటరు ఇ. నాగలక్ష్మి, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి, గ్రామ సర్పంచ్ కె. బుల్లెమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర'లో అధికారుల ప్రతిజ్ఞ

అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):- స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అచ్యుతాపురం మండలం ఎం. జగన్నాధపురం గ్రామంలో ఉదయం ఎనిమిది గంటలకు నిర్వహించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వి. రాజశేఖర్, జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి పాల్గొన్నారు. గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా ప్రకటించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. జూట్ సంచులు పంపిణీ చేశారు. అంగన్వాడీ సెంటర్లను సందర్శించి,హై స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, మొక్కలు నాటారు.

డీవీఎన్ కాలేజీలో స్వచ్ఛాంధ్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- పట్టణంలో నెహ్రూ చౌక్ జంక్షన్ వద్దరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం దాడి వీరునాయుడు కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెహ్రూ విగ్రహం వద్ద పూల కుండీలను ఏర్పాటు చేసి స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా దాడి వీరు నాయుడు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో శనివారం నెహ్రూ చౌక్ మరియు ఎన్టీఆర్ చౌక్ వద్ద శుచి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కూడలి వద్ద వాల్ పోస్టర్స్ ను మరియు బ్యానర్లను కట్టడం వంటి కార్యక్రమాలు ఎవరూ చేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా కదిలే వాటిని వెంటనే తీసివేయడం జరుగుతుందని తెలియజేశారు. వచ్చే శనివారం నుండి అనకాపల్లి పట్టణంలో ఉన్న పార్కులను వారానికి ఒకటి చొప్పున శుభ్రం చేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ దయా మాధురి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ యు నాగేశ్వరరావు, ఎస్ ఆర్ జమీర్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగు మందు తాగి యువకుడి ఆత్మ హత్య

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):- 'సారీ నాన్న.. నాకు ఎంతో చేశారు . నేను కొంచెం కూడా మీకు ఉపయోగపడలేదు. ఇంత వయసు వచ్చినా మీకు ఉపయోగపడకుండా ఉన్నాను. ఉపయోగం లేకుండా ఉండడం కంటే మీకు దూరంగా ఉంటేనే కరెక్ట్ అని అనిపించింది. మిమ్మల్ని కష్ట పెట్టాలని నాకు లేదు" అని వాట్సప్ డీపీలో మెసేజ్ పెట్టి ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన నందిగాం మండలం ఆనందపురం ఊర చెరువు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పజ్జపుకొత్తూరు మండలం సంతగిరికి చెందిన ఇచ్చాపురం హరికృష్ణ(24) విజయనగరంలో వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకునేవాడు . 15 రోజుల క్రితం గ్రామానికి వచ్చాడు.గురువారం ఉదయం విజయనగరం వెళ్లా డబ్బులు ఇవ్వని తల్లిని అడిగాడు. కొద్ది రోజుల్లో ఇంటి సంబరం ఉందని అది అయ్యాక వెళ్ళు అని చెప్పి 500 రూ.ఇచ్చింది . డబ్బులు తీసుకుని బయటికి వెళ్లి ఆనందపురం చెరువు వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు.

గ్రామీణ యువతకు మెరుగైన ఇంజనీరింగ్ విద్య



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- గ్రామీణ యువతకు ఇంజనీరింగ్ విద్యను అందించే ఉద్దేశంతో 25 ఏళ్ల క్రితం అవంతి ఇంజనీరింగ్ సంస్థను ప్రారంభించామని అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆర్ కన్వెన్షన్, స్టార్ హెమ్స్, నర్సీపట్నం లో ఇండస్ట్రీ కనెక్ట్ పేరుతో అవంతి ఆధ్వర్యంలో హ్యూమన్ రిసోర్స్ నిర్వహణ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ముత్తంశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్‌లో కొంచెం వెనకబడినప్పటక విషయ, సాంకేతిక పరిజ్ఞానంలో ముందుంటారని చెప్పారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం, అడిషనల్ డైరెక్టర్ బి. సురేష్ ఉపన్యాసకులు విశిష్ట అతిథులుగా సురేష్ నర్రా, (డీసీహెడ్, ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ లిమిటెడ్, విశాఖపట్నం), వెంకట్ గజ్జల, (సీనియర్ వీపీపీ ఓఓ - గ్లోబల్ ఇంజనీరింగ్, టెక్ మహీంద్రా, హైదరాబాద్) తదితరులు పాల్గొన్నారు.

28వ వార్డులో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ప్రతి నెల మూడవ శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు 28వ వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలుకుదాం అనే నినాదంతో 28 వార్డు రాంనగర్ బజార్ ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, స్థానికులు, వ్యాపారులు ప్రతిజ్ఞ చేసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వార్డు టీడీపీ ఇన్చార్జ్ కనకరాజు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ టీపీవో కొండల రావు , సీవో జయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్, శానిటరీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

పేషంట్ల సహాయకులకు 10 రూపాయలకే భోజనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్ర, తెలంగాణ(ఉమ్మడి రాష్ట్రాల) చైర్మన్ మక్సుద్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు నిత్యం శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు నిత్యం సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. ముఖ్యంగా 18 నెలల పాటు, గోషా హాస్పిటల్ లో ఓపికి వచ్చిన పేషంట్ల కు, పేషంట్ల సహాయకులకు 10 రూపాయలకే భోజనాలను అందించారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు జనవరి నెలలో 6వ తేదీన పాఠశాలలకు వెళ్లి రావడానికి 6 సైకిళ్లను , మార్చి 9వ తేదీన 3 సైకిళ్లను అందించారు. అలాగే ప్రతి సంవత్సరం డిసెంబర్ 8వ తేదీన మేరీ మాత ఉత్సవాలకు, దాదాపు 4,000 మందికి మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వివేకానంద సంస్థ నందు డెంటల్ క్యాంపులు, జనరల్ మెడికల్ క్యాంపులు నిర్వహించి పేషెంట్లకు ఉచితంగా మందులు అందించారు, మరియు లెప్రసి వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అంత చేశారు. పలు సందర్భాలలో వివేకానంద సంస్థ ఆశ్రమంలో అన్నదానాలు నిర్వహిస్తూ, అన్నదానాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇంత గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ గారిని, సంస్థ సభ్యులు సందీప్ రెడ్డిని, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులను, మొన్న జరిగిన వివేకానంద అన్నదాన 25వ వార్షికోత్సవం లో నగర పోలీస్ కమిషనర్ గారు అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ గారిని, సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

Spoken English -2

Topic : Home Appliances% (ఇంటి సామానులు) ?= What's the most useful household appliance that you have?- మీ ఇంటిలో ఎక్కువగా ఉపయోగపడే వస్తువులు ఏవి?

That's definitely the washing machine. - అది ఖచ్చితంగా వాషింగ్ మెషిన్.

When did you buy it?- నీవు దానిని ఎప్పుడు కొన్నావు?

I bought it 2 years ago. - నేను దానిని రెండు సం. క్రితం కొన్నాను.

Actually, my mom gave it to me as a birthday present. - నిజానికి మా అమ్మ నాకు బర్త్ డే బహుమతిగా ఇచ్చింది.

Is it expensive? - అది బాగా ఖరీదా?

I don't think it cost that much. - అది పెద్ద ఎక్కువ ఖరీదు అని నేను అనుకోవడం లేదు.

Is it easy to use? - అది ఉపయోగించడానికి తేలికగా ఉంటుందా?

Yes, it's pretty simple. - అవును, చాలా సులభంగా వుంటుంది.

How does it work? - ఇది ఎలా పని చేస్తుంది.?

Just put clothes in, press the desired button and everything will be done within several minutes. - కేవలం బట్టలు దానిలో కావలసిన బటన్ నొక్కితే కొన్ని నిమిషాల్లోనే మొత్తం అయిపోతుంది.

How often do you use it? - నీవు తరచుగా ఎప్పుడు ఉపయోగిస్తావు?

I wash my clothes twice a week. - వారానికి రెండు సార్లు నా బట్టలు ఉతుకుతాను.

Will you replace it with a more modern one? - దాని స్థానంలో అదునాతనమైనది మారుస్తావా?

No, because it was a present and it's still working well. - లేదు, అది బహుమతిగా వచ్చింది. అది ఇంకా బాగానే పనిచేస్తున్నది

How does your life change with that household appliance? - ఆ ఇంటి సరుకుతో నీ జీవితం ఎలా మారింది?

It makes our life more convenient. We can save time as well. - అది మా జీవితాన్ని సుఖమయం చేస్తున్నది. మా సమయం కూడా ఆదా అవుతున్నది.

Do you think that household appliances will make people lazier and lazier? - ఇంటి సామానులు ప్రజలను బాగా బద్ధకస్తులను చేస్తాయని మీరు భావించుచున్నారా?

Yes, to some extent. With the help of electronic equipment, people tend to forget manual tasks and become lazier. - కొంత వరకు అవును, ఎలక్ట్రానిక్ సామగ్రితో ప్రజలు చేతితో చేయదగు మర్చిపోయి బద్ధకస్థులుగా తయారవుతున్నారు.

By Dr.P.V.Ram

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి పూర్తిగా స్వస్తి

- ప్రజలకు మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు - జీచ్ రోడ్డు లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావాలను చూపే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండామని, పూర్తిగా స్వస్తి పలుకుదామని, స్వచ్ఛ విశాఖ సాధనకు అందరం కలిసి కట్టుగా నడుద్దామని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. కాస్మర్ వంలీ మహిళామ్మార రావదానికి ప్లాస్టిక్ ప్రధాన కారణంగా నిలుస్తుందని ప్రజలంతా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని, ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు ప్రతి మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను శనివారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ సమీపంలోని కాళీమాత ఆలయం వద్ద నిర్వహించారు. ప్రన్సిపల్ సెక్రటరీ, జిల్లా ప్రత్యేక అధికారి కాటమనేని భాస్కర్ భాగస్వామ్యమై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మహిళలకు గుడ్డ సంచుల పినియోగ ఆవశ్యకతలను తెలిపి వారికి వాటిని అందజేశారు. మేయర్, కలెక్టర్ లతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో 100 అడుగుల వస్త్రంతో తయారు చేసిన బ్యానర్ చేతబట్టి మహిళలు, యువత ముందుకు సాగారు. ప్లాస్టిక్ వద్దు.. గుడ్డ సంచులే ముద్దు అని నినదించారు. ఈ క్రమంలో అందరి చేతా ప్రత్యేకాధికారి కాటమనేని భాస్కర్ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల్లో వేడివేడి వస్తువులను అన్లైన్ వేదికలుగా ఆర్డర్ చేసుకొని తినటం వల్ల క్యాన్సర్ రావడానికి అవకాశం ఉందని, ప్రజలు దానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని, దానిలో భాగమే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమని గుర్తు చేశారు. ప్లాస్టిక్ ను సమూలంగా నిర్మూలించేందుకు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈ వారం అజెండాలో ప్రధాన అంశం ప్లాస్టిక్ నిషేధం ఉందని, దానికి అనుగుణంగా ప్రజలు స్వచ్ఛందంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కలెక్టర్ జూన్ ఒకటో తేదీ నుంచి జిల్లాలో ప్లాస్టిక్ వస్తువుల క్రయ, విక్రయాలపై, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, దాడులు నిర్వహించి అమ్మేవారిపై జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు.

జీవీఎంసీ అదనపు కమిషనర్లు సోమన్నారాయణ, చర్మ, రమణ మూర్తి, సీఎంహో నరేశ్, వివిధ జోన్ల కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, పోల్యూషన్, పరిశ్రమల శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన యువకుని ఉసురు తీసిన ఈత సరదా

- పంట పొలాల మధ్య నిరుపయోగ బావిలో పడి గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థి మృతి.
- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వసతి గృహ నిర్వాకుడు నిర్లక్ష్యమే విద్యార్థి మృతికి కారణమని విద్యార్థి తల్లి ఆరోపణ

చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- హెూలీ పండగ రోజు రంగులు చల్లుకుంటూ సరదాగా ఉండవలసిన సమయంలో చింతపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 లో ఆరవ తరగతి చదువుతున్న పాంగి యోసేపు (12) చిలకల మామిడి గ్రామ సమీప పంట పొలాల వద్ద ఉన్న నిరుపయోగ బావిలో స్నానానికి దిగి పూడికలో కూరుకుపోయి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుమారుడు మృతి విషయం తెలుసుకున్న తల్లి పాంగి రామి కుటుంబ సభ్యులు, మేడూరు గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం వద్ద ఆందోళన చేపట్టారు. వసతి గృహ నిర్వాహకుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ల నిర్లక్ష్యం కారణంగా తన కుమారుడు మృతి చెందాడని, మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 30 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని, మృతికి కారకులైన వసతి గృహ నిర్వాహకుడు, ప్రధానోపాధ్యాయుడును వెంటనే విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వసతి గృహ నిర్వాహకుడు విద్యార్థులకు సక్రమంగా భోజనం, మెనూ ప్రకారంగా కూరలు పెట్టడం లేదని వారు ఆరోపించారు. పాఠశాలలో నీరు సక్రమంగా లేకపోవడంతో స్నానాలకు విద్యార్థులు ఆరు బయటకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వసతి గృహ నిర్వాహకుడు, ప్రధాన ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సీఐ వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం వద్ద ఆందోళన చేపడుతున్న కుటుంబ సభ్యులకు నచ్చజెప్పడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలం నుంచి గిరిజన సంక్షేమ బాలుర-2 పాఠశాల వరకు మృతదేహం తరలిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి మృతదేహాన్ని ఆటోలో చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ కుటుంబ సభ్యులు నసేమిరా అంటూ ఆశ్రమ పాఠశాల వద్ద మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. సంఘటనా స్థలం వద్ద మృతదేహాన్ని స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆశ్రమ పాఠశాల వద్ద మృతదేహాన్ని ఉంచి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. స్థానిక ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలతలు మృతదేహాన్ని సందర్శించారు. ఆందోళన చేపట్టిన వారిలో చిక్కుడు అశోక్ కుమార్, పాంగి జీవన్ కుమార్, పాంగి కార్తిక్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, గిరిజన సంఘం, విద్యార్థి సంఘం నాయకులు, మేడూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలను రక్షించాలి

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన



అరకులోయ, (విశాఖ సమాచారమ్):- అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు వేలి మండలం బొందం పంచాయతీ కొత్తవలసలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మిరియాల శిరీష దేవి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్క గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయాలి, జీయో వాల్మీకిలను ఎస్టీ జాబితా చేర్చాలి అని అసెంబ్లీలో ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలను వెనక్కుతీసుకోవాలని నిరసన అరకు వేలి మండల కార్యదర్శి గత్తుం బుజ్జిబాబు మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభలో మిరియాల శిరీష దేవి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్క గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయాలన్న వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి.చట్ట సభల్లో ఒక ఆది వాసి శాసన సభ్యురాలు తను కూడ ఒక ఆదివాసీ విద్ద యే అని మరిచి పోయి పార్టీ చెప్పే స్క్రిప్ట్ తో మాట్లాడటం ఆదివాసీ సమాజన్ని మోసం చేయడమే అని ఆదివాసీ గిరిజన సంఘం హెచ్చరిస్తుంది.

గిరిజన ప్రాంతం సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తారని గిరిజన ప్రాంతం నుండి ప్రజలు శాసన సభకు పంపితే గిరిజన చట్టాలు కాల రాసి గిరిజనేతరులకు వత్తసు పలకడం ఇది గిరిజన ప్రజాలకు ద్రోహం చేయడమే, గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు వలన రక్షణ లేకుండా పోతుంది. గిరిజనులు సమాజంలో ఆర్థికంగా సామజికంగా అన్ని విధాలుగా నాగరిక సమాజానికి అందనంత దూరంలో ఉన్నారని నాడు అనేక పోరాటాల ఫలితంగ రాజ్యాంగంలో గిరిజనులకు 5%పై 5%పై 1% షెడ్యూల్డ్ గిరిజన ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు చేసారు. నాటి నుండి నేటి వరకు గిరిజనులకు రక్షణ కవసంగ పని చేస్తున్నాయి. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం రక్షణకు మా ప్రభుత్వం కట్టుబది ఉందని చచెప్పే టీడీపీ కూటమి ప్రభుత్వం తమ పార్టీకి చెందిన శాసన సభ్యుల్ రోజుకు ఒకరు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే గిరిజన చట్టాలు, ప్రజాలు అంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు ఎమ్మెల్యే లకు ఎంత వ్యామోహమొ ఒకరి తరువాత ఒకరు చేస్తున్న వ్యాఖ్యల ద్వారా తెలుస్తుంది. ఈ ప్రభుత్వాలకు గిరిజన ప్రాంతంలో ఉన్న 1/70 పెసా వంటి చట్టలను పటిష్ఠంగా అమలు చేసి గిరిజన ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనే లేదు.ఉంటే చట్టాలను సవరణలు చేయాలి అనుకోరు. గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టలను సవరణల పేరుతో నిర్వీర్యం చేసి ఇక్కడ ఉన్న సహజ వనరులు, భూములును కారు సొకగా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాయి. అందు చేత గిరిజన శాసన సభ్యుల నోటితో ఇటువంటివి మాట్లాడిస్తున్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ప్రభుత్వం ఇక్కడ సాగు చేస్తున్న కాఫీ మిరియాలు ఇతర అటవీ ఉత్పత్తిల మీద దృష్టి పెట్టి కూటిరా పరిశ్రమలు పెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. జీఓ నెంబర్ 03 ని పునరుద్ధరణ చేసి 100%స్థానిక యువతకె ఇక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించి గిరిజన గ్రామాలకు విద్యా వైద్యం రోడ్లు,సాగు నీరుకు చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలి. ఆదివాసీల చట్టాల జోలికొస్తే ఆదివాసీ గిరిజన సంఘం చూస్తూ ఊరుకోదు గిరిజన ప్రజా సంఘాలు ప్రజాలు అందరు ఐక్య కార్యాచరణతో గిరిజన చట్టాలు ప్రాంతాన్ని కాపాడుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు టి. జోషి పంచాయతీ నాయకులు జి సీతన్న, రవీంద్ర బాబు, జి.ప్రసాద్, టి. వెంకట్ రావు అర్జున్ టి.శివ తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్-హైదరాబాద్‌లో ఖాళీలు

హైదరాబాద్‌లోని ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ తెలంగాణ, ఏపీ స్పోర్ట్స్ కోటాలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

స్పోర్ట్స్ విభాగాలు: అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్, బాస్కెట్‌బాల్, బాడీ బిల్డింగ్, బ్రిడ్జ్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, స్క్వాష్, స్విమ్మింగ్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్.

పోస్టు పేరు - ఖాళీలు

1. స్టెనోగ్రాఫర్-(గ్రేడ్-2: 02
2. ట్యాక్స్ అసిస్టెంట్: 28
3. మల్టీ టాస్కింగ్ స్టాఫ్(ఎంటీఎస్): 26

మొత్తం ఖాళీల సంఖ్య: 56

మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫ్యాకల్టీ పోస్టులు

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదోతరగతి, ఇంటర్, డిగ్రీలో ఉత్తీర్ణత ఉండాలి.

వయోపరిమితి: జనవరి 1, 2025 తేదీ నాటికి స్టెనోగ్రాఫర్, ట్యాక్స్ అసిస్టెంట్‌కు పోస్టుకు 18 నుంచి 27 ఏళ్లు, ఎంటీఎస్ పోస్టులకు 18 నుంచి 25 ఏళ్లు ఉండాలి.

జీతం: నెలకు స్టెనోగ్రాఫర్ గ్రేడ్-2 పోస్టుకు రూ.25,500 - రూ.81,100, ట్యాక్స్ అసిస్టెంట్‌కు రూ.25,500 - రూ.81,100, ఎంటీఎస్ పోస్టులకు రూ.18,000 - రూ.56,900.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 5

INCOME TAX Recruitment Notification

మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫ్యాకల్టీ పోస్టులు

మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 16వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు - ఖాళీలు

1. అసిస్టెంట్ ప్రొఫెసర్-(గ్రేడ్-2
2. అసిస్టెంట్ ప్రొఫెసర్-(గ్రేడ్-1

మొత్తం ఖాళీల సంఖ్య: 22

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

జీతం: నెలకు అసిస్టెంట్ ప్రొఫెసర్-(గ్రేడ్-2కు రూ.70,900, అసిస్టెంట్ ప్రొఫెసర్-(గ్రేడ్-1కు రూ.1,01,500.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1500. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 16.

ఏపీలో పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ఎస్ఎస్సీ హాల్ టికెట్‌తో దరఖాస్తు చేసుకునే అవకాశం

వెబ్‌సైట్‌లో మెటీరియల్, పాత ప్రశ్నాపత్రాలు

ఆంధ్రప్రదేశ్‌లో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్ (AP Polycet 2025) కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి విద్యార్థులు తమ ఎస్ఎస్సీ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి దరఖాస్తు చేయవచ్చు.

ఈ పరీక్షకు సంబంధించి పాత ప్రశ్నాపత్రాలు, మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఏపీ పాలిసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది.

ఇక, ఏపీ పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 30న జరగనుంది. అథ్లెటిక్స్ విభాగంలో జరిగే ఈ పరీక్షలో మొత్తం 120 ప్రశ్నలు ఉంటాయి. మ్యాథ్ మెటిక్స్ నుంచి 50, ఫిజిక్స్ నుంచి 40, కెమిస్ట్రీ నుంచి 30 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు, నెగిటివ్ మార్కులు లేవు. ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.400లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే రూ.100లు దరఖాస్తు రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఖాళీలు

నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా ఖాళీగా ఉన్న మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 13వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు-ఖాళీలు

1. అసిస్టెంట్ జనరల్ మేనేజర్: 01
2. అసిస్టెంట్ మేనేజర్: 01
3. జూనియర్ ఎగ్జిక్యూటివ్: 02

మొత్తం ఖాళీల సంఖ్య: 04

ఆంధ్రప్రదేశ్ ఎడుకేషన్ డెవలప్‌మెంట్ బోర్డ్‌లో ఖాళీలు

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, సీఏ, ఐసీడబ్ల్యూఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 13-04-2025 తేదీ నాటికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌కు 42 ఏళ్లు, అసిస్టెంట్ మేనేజర్‌కు 30 ఏళ్లు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు 28 ఏళ్లు మించకూడదు. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.

జీతం: నెలకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌కు రూ.7,000 - రూ.20,000, అసిస్టెంట్ మేనేజర్‌కు రూ.30,000 రూ.1.20,000. జూనియర్ ఎగ్జిక్యూటివ్‌కు రూ.26,000 - రూ.93,000.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష ఆధారంగా.

దరఖాస్తుకు చివరి తేదీ: 13-04-2025.

విశాఖ సమాచారమ్
ఆదివారం 16-3-2025

అన్నార్తుల ఆక్రందన!

దాదాపు ఐదు దశాబ్దాలుగా కుల, మతాలకతీతంగా అందరికీ అన్నం పెడుతున్న ఓ అన్నదాన సత్రాన్ని, ఆశ్రమాన్ని కూల్చివేశారు. కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం పరిధిలో 'కాశినాయన జ్యోతి క్షేత్రం'గా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం నల్లమల అడవిలో ఉంది. ఒక మండలమే ఆయన పేరుతో ప్రసిద్ధి చెందిందంటే ఈ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యత ఏమిటో అర్థమవుతుంది. అవధూత కాశినాయన 1995లో ఇక్కడ సమాధి అయ్యారు. ఆయన హయాంలోనే ఈ ప్రాంతంలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అన్నదానం చేసేవారు. కాళీ అన్నపూర్ణేశ్వర ఆలయాన్ని ఈ ప్రాంతంలో నిర్మించి ఆకలితో జీవులు ఉండకూడదన్న సంకల్పంతో కడుపు నిండా అన్నం పెట్టడమే తన లక్ష్యంగా ఈ ఆశ్రమాన్ని నడిపారు. ఈ అన్నదాన సత్రం లక్షలాది మంది ఆకలి తీర్చింది. అక్కడ భోజనం చేసే అన్నార్తుల సంఖ్య వేల నుంచి లక్షలకు చేరింది. కాశినాయన జ్యోతి క్షేత్రంలో తొమ్మిది అలయాలు ఉన్నాయి. కాళీ అన్నపూర్ణా దేవి అలయాన్ని కాశినాయన ప్రతిష్ఠ చేయగా అనంతర కాలంలో మిగతా వాటిని భక్తులు నిర్మించారు. కాశినాయనకు గోవులంటే అమితమైన ప్రేమ. ఆయన సంస్మరణార్థం గోవులను సంరక్షించడానికి పెద్ద గోశాలను నడుపుతున్నారు.

కాశినాయన జ్యోతి క్షేత్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమం అన్నదానం. ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఇక్కడి ఆశ్రమ నిర్వాహకులు ఉదయం 3:30 గంటల నుంచి ఈ పనుల్లో తలమునకల్లే ఉంటారు. ఇక్కడ భోజనం చేయడానికి కుల, మతాలను పట్టించుకోరు. ఏ ప్రాంతం వారన్నది చూడరు. ఎన్ని రోజులు ఉంటారని అడగరు. ఎవరైనా ఎప్పుడైనా రాత్రయినా, పగల్లైనా ఎప్పుడూ భోజనం అందుబాటులో ఉండేలా ఆశ్రమ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటారు. ఆయన చర్రంతి రోజున మూడు లక్షల మందికి పైగా ఇక్కడ భోజనాలు చేస్తుంటారు. ఈ క్షేత్రం సేవకు తోడ్పడేందుకు అర్హులైన్నవారు ఓ సత్రాన్ని, రెడ్డి సంఘం వారు ఓ సత్రాన్ని, రజకులు, కుమ్మరులు రెండు సత్రాలను నిర్మించారు. వీటిలో కొన్ని సత్రాలను అటవీ అధికారులు కూల్చివేశారు. 500 ఆవులున్న గోశాలను ఇక్కడి నుంచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా తరలించింది. ఇక్కడి శిల్ప సంపద కూడా అడ్డుతంగా ఉంటుంది. ప్రజలు తండోప తండాలుగా ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. అన్న క్యాంటిన్లలో అందించే భోజనం కంటే 100 రెట్లు ఎక్కువ నాణ్యతతో ఇక్కడ ప్రజలకు ఉచితంగా అందిస్తుంటారు. అలాంటి ఉచిత అన్నదాన సత్రాన్ని, ఆశ్రమాన్ని ఏకపక్షంగా కూల్చివేయడం భక్తులను కలిచివేసింది.

సనాతన ధర్మానికి దన్ను తానేనని అనేసినా చెప్పుకునే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని అటవీ విభాగం వారు ఈ ఆశ్రమంపై దాడికి పాల్పడి బుల్డోజర్లతో కూల్చివేశారు. దీంతో అన్ని రాజకీయ పక్షాలు, వివిధ ధార్మిక సంఘాలు ఈ సమస్యపై గళమెత్తాయి. అన్నమాచార్య వీతాధిపతి విజయ శంకర స్వామి, అచలానంద ఆశ్రమ పెద్దలు ఈ ప్రాంతాన్ని సందర్శించి తమ ఆవేదనను వెల్లడిరచారు. అన్నదాన సత్రంపై, పొందూ ధార్మిక క్షేత్రంపై జరిగిన దాడికి వ్యతిరేకంగా ఈ నెల17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వేలాది మందితో నిరసన తెలియజేస్తున్నట్టు విజయ శంకర స్వామి ప్రకటించారు. దీంతో మంత్రి లోకేశ్ జరిగిన ఘటనకు క్షమాపణ చెబుతున్నానని, సొంత నిధులతో కూలిన నిర్మాణాలను తిరిగి నిర్మిస్తామని నష్ట నివారణ ప్రకటన చేశారు. ఇదే అంశంపై దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కాశినాయన జ్యోతి క్షేత్రం ట్రైగర్ జోన్ పరిధిలో ఉన్న కారణంగా అటవీ శాఖ అధికారులు కూల్చివేతలకు సిద్ధమయ్యారని, దీనిని నివారించడానికి తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడిరచారు. ఇదే అంశంపై పలువురు ప్రజాప్రతినిధులు శాసనసభలో తమ గళాన్ని వినిపించారు. అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ మాత్రం ఇంతవరకు నోరు మెదపలేదు. పొందూ ధర్మ రక్షకులమంటూ లక్షల మందితో విజయవాడలో కోట్లాది రూపాయల ఖర్చులతో భారీ సభలు నిర్వహించిన ఆర్చిన్ఎన్ఎస్, విశ్వహిందూ పరిషత్, వీటితో అంటకాగుతున్న బీజేపీ నోరు తెరవకపోవడం విచిత్రం. కాశినాయన క్షేత్రంలో జరుగుతున్న కూల్చివేతల వెనుక ట్రైగర్ జోన్ సమస్య కంటే కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు జరుగుతున్న కుట్రగా పలువురు భావిస్తున్నారు.

తెగిన రెక్కలు

The Broken Wings

Kahlil Gibran

జిబ్రాన్ గురించి నాకు అవీ ఇవీ చెప్పి ఆయన రచనలు చదివేటట్లు చేసిన మిత్రుడు తళ్లావజల లలితాప్రసాద్. మేం హైదరాబాద్ నగర్లో 1982 ప్రాంతంలో ఓ గదిలో ఉండేవాళ్ళం. అప్పుడు లలితాప్రసాద్ కవితలు రాస్తుండేవారు. వాటిలో కొన్ని అనువాద కవితలూ ఉండేవి. అతను తర్జుమా చేసిన వాటిలో ఖలీల్ జిబ్రాన్ రచనలు ఉన్నాయో లేవో నాకు గుర్తుకు రావడం లేదు. కానీ సమయమొచ్చినప్పుడు జిబ్రాన్ గురించి చెప్పుండేవారు.

అనంతరం చిక్కాల కృష్ణారావుగారు అనువదించిన ఖలీల్ జిబ్రాన్ పుస్తకాలు చదవటం మొదలుపెట్టాను. ఆయనకొకమారు ఈ పుస్తకాల గురించి ఉత్తరం రాస్తే ఓ మూడు పుస్తకాలు పంపారు తను రాసినవి. చదివాను. ఆయనకు కృతజ్ఞతలు చెబుతూ ఉత్తరమూ రాశాను.

కొన్ని రోజుల తర్వాత మళ్ళీ మద్రాసు వెళ్ళినప్పుడు ఖలీల్ జిబ్రాన్ రచనలకు తమిళ అనువాద పుస్తకాలు మార్కెట్లో ఉంటే కొని చదివాను. ఇంగ్లీషు జ్ఞానం నాకు లేకే అనువాదాలను చదవడం. ఇంగ్లీషు చదవడం వచ్చుతప్ప అర్థం చేసుకుని ఆస్వాదించడం చాతకాదు.

నిన్న మధ్యాన్నం అర లోంచి తీసి చదువుతున్న పుస్తకం బ్రోకన్ వింగ్స్. తమిళంలో మురిందా సిరగుగళ్ అని అంటారు. ఈ పుస్తకాన్ని "తురవి" అనే ఆయన రాశారు. ఇది ఆయన కలం పేరు. అసలు పేరు ఎం. పద్మనాభన్. ఆయనకు కవితలంటే ప్రేమ. భక్తి. మానవత్వంతోపాటు కవితలపై ఉన్న ప్రేమతో ఆయన ఈ పుస్తకానికి ముందు ఓ డజన్ పుస్తకాలు రాశారు. ఆయన రాసిన ప్రేమ కవితతలో మొదటిది "నీ వాకిట్లో నా పాదాలు". తర్వాతి రోజుల్లో జ్ఞాపకపువ్వులు, నిన్నటి రాగాలు, దేతినిండా కలలు వంటి పుస్తకాలు రాశారు. ఇవన్నీ ప్రేమతో కూడినవే. ఆయన రాసిన పుస్తకాలు చదివి వాటిపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టా పొందిన వారున్నారు.

ఆయన బ్రోకన్ వింగ్స్ (ఖలీల్ జిబ్రాన్) పుస్తకాన్ని కవితల రూపంలో రాశారు. దానికి ముందుమాట కూడా కవితలోనే అర్పించారు.

ప్రపంచం
ఎంపిక చేసిన ఆణిముత్యాల్లాంటి
విశిష్ట ప్రేమకథలలోఖలీల్ జిబ్రాన్
"బ్రోకన్ వింగ్స్" ఒకటి!

ఇది రెండు తేనెచుక్కలు
కన్నీటి చుక్కలుగా మారిన కథ!

కొవ్వొత్తి మంటకు
ఓ నెమలీక కాలి బుగ్గిపాలైన కథ!

ఓ హరివిల్లు
కట్టెగా మారి కాలిపోయిన వేదన!

ఓ మంచుబిందువు
శవం పెదవులపై పడిన
ఆవేదన!

ఇది
కర్పూరం
టాయిలెట్లో మండిన అవలక్షణం!

ఓ వేణువుని
ఏనుగు సమిలి మింగేసింది!

విధి
ఓ చందన పాత్రను
సిగరెట్ నుసితో
నింపేసింది!

ఇది చాలు
ఈ పుస్తకం గురించి
ఓ మహాకవి
కన్నీరూ తేనే
కలిసి రాసిన కావ్యాన్ని
తమిళంలో రాయడానికి
నేను తపస్సు చేసుండాలి!

ఈ కవితాక్షరాలను
పుస్తక రూపంలో
పుష్పింప చేసిన
మధురమైన మిత్రుడు
నర్మదా రామలింగానికి
హృదయపూర్వక కృతజ్ఞతలు!

ప్రేమతో ఈ మాటలు చెప్పుకున్న అనువాదకుడి రచన చదువుతుంటే అది అనువాదంలా అనిపించలేదు.

ఆయన తమికంలో దైరెక్టుగా రాసిన పుస్తకంలా అనిపించింది నావరైతే.

జిబ్రాన్ లెబనాన్ కవి. తత్వవేత్త. తన ప్రేయసి గురించి రాసిన కావ్యమిది. తొలి చూపుకే ప్రేమ అన్నట్లుగా జిబ్రాన్ ఆమెను చూడటంతోనే ప్రేమలో పడతాడు. ఆమె పేరు సెల్మా ఆమెను కలుసుకున్నప్పుడు జిబ్రాన్ వయస్సు 18. సెల్మా వయస్సు 23.

కానీ ఆమెకు మరొకరితో పెళ్ళవుతుంది. పెళ్ళయిన తర్వాత అయిదేళ్ళపాటు పిల్లలు పుట్టకపోవడంతో సెల్మాను గొడ్రాలుగా చిత్రీంచేస్తారు. ఈ మాటతో ఆమె తీవ్ర ఆవేదన చెందుతుంది. ఆమె ప్రార్థనా మందిరానికి వెళ్ళి భగవంతుడికి తన బాధను విన్నవించుకుంటుంది. ఆ సమయంలో జిబ్రాన్ ఆమెనం కలిసి ఓదారుస్తాడు. ధైర్యం చెప్పాడు. ఓమారు ఆమె జిబ్రాన్ తో చెప్పింది "నీతో ఓడే నా చివరి కలయిక" అని!

అయితే జిబ్రాన్ ఇద్దరం సముద్రమార్గంలో ఎలో వెళ్ళిపోయి కొత్త జీవితం ప్రారంభిద్దామంటాడు. కానీ సెల్మా ప్రేమతో తిరస్కరిస్తుంది.

"రెక్కలలో ఒకటి తెగిపోయింది. మిగిలిన ఒక్క రెక్కతో ఆ పక్షి బహుదూరం ఎగరలేదు...." అని పరోక్షంగా అంటుంది సెల్మా. తనసిక కలవడానికి ప్రయత్నించవద్దని గట్టిగా చెప్పంది.

ఆమె నిజాయితీకి జిబ్రాన్ ఆశ్చర్యపోతాడు. విస్తుపోతాడు. అదే వారి మధ్య చోటుచేసుకున్న చివరి కలయిక.

మరో అయిదేళ్ళకు సెల్మాకు ఓ అందమైన కొడుకు పుడతాడు. అయితే అదేం దురదృష్టమో పుట్టిన వెంటనే చనిపోతాడు. తనను ఈ దారుణమైన ప్రపంచంనుంచి తీసుకుపోవడానికి వచ్చిన ప్రాణమని చనిపోయిన ఆ కొడుకుని గట్టిగా కౌగిలించుకుని సెల్మాకూడా ప్రాణాలు విడుస్తుంది. ఒకే శవపేటికలో తల్లికొడుకుల శవాలను ఉంచి పూడ్చేస్తారు.

విషయం తెలుసుకున్న జిబ్రాన్ శ్మశాన వాటికకు వెళ్తాడు. అక్కడి మనిషిని అడుగుతాడు "సెల్మా తండ్రిని పాతిపెట్టిన చోటుని నాకు చూపగలవా?" అని.

ఆ మనిషి చెప్తాడు...

"ఇదిగో అక్కడే పాతాను మొట్టమొదటగా సెల్మా తండ్రి భౌతికకాయాన్ని. ఇప్పుడు దానిపైనే సెల్మాను, సెల్మాపైన ఆమె రొమ్ములను కౌగిలించుకున్న తీరులో ఆమె కొడుకు శవాన్ని" అని.

అప్పుడు జిబ్రాన్ "నువ్వు నా హృదయాన్నీ నరికి ఇక్కడే పాతిపెట్టావు" అంటాడు.

ఇన్నేళ్ళయినా జిబ్రాన్, సెల్మా ప్రేమ ఇంకా సజీవంగా ఉండని చెప్పడానికి ఇంతకన్నా ఇంతేం కావాలి.

శ్మశానంలో గోతులు తవ్వే ఆ మనిషి చెట్ల మధ్య నుంచి వెళ్ళిపోతాడు. కంటికి కనిపించనంత దూరంగా వెళ్ళిపోతాడు. ఆవేదన తట్టుకోలేక జిబ్రాన్ సెల్మా నిద్రపోతున్న చోట ఒరిగి కన్నీరుమున్నీరవడంతో బ్రోకన్ వింగ్స్ కావ్యం ముగుస్తుంది.

ఖలీల్ జిబ్రాన్ గురించి చెప్పిన లలితా ప్రసాద్ కి, చిక్కాల కృష్ణారావుకి కైమోడ్పు!!



- యామిజాల జగదీశ్

గ్రహాంతర వ్యవసాయంపై మానవుడి కన్ను

చంద్ర, అంగారక గ్రహాలు కొంత అనుకూలం

మానవుడు సృష్టిలోని గ్రహాలను కనుగొనడం తోపాటు వాటిలో కొన్నింటిని తనకు అనుకూలంగా మార్చుకుంటున్నాడు. ఇప్పటికే భూమండలాన్ని నివాసయోగ్యంతో పాటు వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. వ్యవసాయం ద్వారా ఆహారం పండిస్తున్నారు.భూమి సారాన్ని పూర్తిగా ఎక్సప్లాయిట్ చేయడం జరిగింది.ఒక్క భూగోళంలోని జనాభాకు 1.7 భూగోళాల సరిపడినంత వనరులను ఉపయోగిస్తున్నారని ఒకనర్వేలోతేలింది. ఇదే కొనసాగితే 2050 నాటికి మూడుగోళాలకు సరిపడా వనరులు అవసరమవుతాయని ఒక అంచనా. భూమి పుట్టినప్పటి నుంచి వైపరీతాల వల్ల బదుసారులు జనాభా అంతరించిపోయిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ప్రస్తుతం మానవుడు ప్రకృతి ధ్వంసం చేసి తాను సౌకర్యాలను పెంచుకుంటున్నారు. అది తాత్కాలికమేనని శాస్త్ర వేత్తలు భావిస్తున్నారు. ఏ సమయంలోనైనా ప్రకృతి ప్రకోపించి భూమి మీద జీవరాసులు అంతరించిపోయే అవకాశం ఉంది.అది ఒక మహామార్గి కావచ్చు.గ్రహశకలం భూమిని ఢీకొనవచ్చలవ్ కావచ్చు.వాతావరణ మార్పులు వల్ల కావచ్చని శాస్త్రవేత్త లు అంచనా వేస్తున్నారు. అందుకని ఈ వివత్త సంభవించే ముందే కొత్త ఆవాసం వెతుక్కునే పనిలో మానవుడు పడ్డాడు. దానికోసం పరిశోధనలను ముమ్మరం చేసాడు. చంద్రగ్రహం,అంగారకగ్రహల్లో కొద్దిపాటి మార్పులు చేసుకుని నివసించే ఏర్పాట్లు చేసుకోవాలని పరిశోధనలు ప్రారంభించారు. ఆవాసం దొరికితే దాలుడు కదా. ఆహారం కావాలి కదా.అందుకు అక్కడ కాపలసిన పంటలు పండించడానికి ఇప్పటినుంచే ప్రయత్నాలు శీర్వరం చేస్తున్నారు. 1969వ సంవత్సరంలో అమెరికా అంతరిక్ష కేంద్రం చంద్రుని మీదకు ఉపగ్రహాన్ని పంపింది.ముగ్గురు హోమ్మగాములు విజయవంతంగా చంద్రుని మీద అడుగిడి భూమిమీదకు సురక్షితంగా తిరిగి వచ్చారు. అప్పటినుంచి అనేక దేశాలు చంద్రునిపై కి ఉపగ్రహాలను పంపడం,అక్కడి వాతావరణం పై పరిశోధనలు ప్రారంభించారు. భారత్ కూడా చంద్రుని మీద ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. అమెరికా, చైనా, భారత్ లు గ్రహాంతర

వ్యవసాయంపై దృష్టి పెట్టాయి.ఇటీవల అంగారక(మార్స్)గ్రహం పైకూడా మానవ ఆవాసం యోగ్యమైనదా కాదా అనే అంశంపై పరిశోధనలు ఊపందుకున్నాయి. ఒకసారి ఈ రెండు గ్రహాలు ఎంతవరకూ వ్యవసాయ యోగ్యమైనవనే అంశం పరిశీలిద్దాం.

చంద్రుడిపై భూమిపై లాగా గాలి మండలం ఉండదు.అక్కడి ఉష్ణోగ్రతపై నియంత్రణ ఉండదు.పగలు 127 డిగ్రీలు,రాత్రి మైనస్ 173 డిగ్రీల వరకూ ఉంటుంది.అలాగే పంటలు పండించాలంటే నీరు అత్యంత ముఖ్యం.అక్కడ మంచు ఉందని కనుగొన్నారు.ఈ మంచును నీరుగా మార్చే అవకాశం ఉంది.చంద్రునినేల భూమిలోని నేలలా సారవంతం కాదు.దానిలో పోషకాలు లేవు.ఈ నేల మొక్కలకు హానికరమైన సూక్ష్మ కణాలతో నిండి ఉంది.అలాగే గురుత్వాకర్షణ తక్కువగా ఉంది.భూమితో పోలిస్తే16 వంతు మాత్రమే.

చంద్రునిపై గాలి,నీరు,తగిన ఉష్ణోగ్రతలు నియంత్రించగల డోమ్ లను నిర్మించడం ద్వారా మొక్కలను పెంచే అవకాశం ఉంది.భూమి లేకుండానే నీటిలో హైడ్రో ఫోనిక్స్,గాలిలో ఏరోపోనిక్స్ ద్వారా మొక్కలను పెంచుకోవచ్చు.అధిక ఉష్ణోగ్రతలు,తక్కువ నీటిని ఉపయోగించి విత్తనాలను రూపొందించి ఫలితాలను సాధించే అవకాశాలు ఉన్నాయి.భూమి నుంచి హ్యూమస్, మైక్రోట్స్ తీసుకు వెళ్లి చంద్రుని నేలలో కలిపితే వ్యవసాయం చేసుకునే అవకాశం ఉండని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.నాసా,చైనా అంతరిక్ష సంస్థలు మొక్కలు పెంచే ప్రయోగాలు ప్రారంభించారు.చైనా మిషన్ పత్తి మొక్కను మొలిపించింది.కాని ఎక్కువ కాలం బతకలేదు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో భవిష్యత్తు లో చంద్రునిపై సాగు సాధ్యం అయ్యి పంటలు పండే అవకాశం ఉంది.దాంతో పాటు అక్కడి స్థిర నివాసం, అంతరిక్ష యానాలు అవసరమవుతాయి.

చంద్రునిపై వాతావరణం,అంగారకుడిపై వాతావరణం కొంచెం భిన్నంగా ఉన్నా గ్రహాంతర వ్యవసాయానికి తీసుకునే చర్యల్లో సారూప్య ముండే అవకాశం ఉంది.అంగారకుడిపై ఉష్ణోగ్రత తక్కువ, చలి వాతావరణం ఎక్కువ.సరాసరి ఉష్ణోగ్రత మైనస్ 63 డిగ్రీలు,చలికాలం మైనస్ 125 డిగ్రీల వరకూ ఉంటుంది.గాలి కూడా తక్కువ.గాలిలో 95 శాతం కార్బన్ డయాక్సైడ్ ఉంది.మానవులకు,మొక్కలకు కావలసిన గాలి అందుబాటులో ఉండదు.మంచు ఉన్న కారిగినివి.అలాగే మట్టిలో పోషకలేమి, గురుత్వాకర్షణ భూమితో పోల్చితే 38 శాతం మాత్రమే ఉంది.చంద్రుని వలె ఇక్కడ మొక్కలు పెంచడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. చంద్రుడు,అంగారకుడిపై వ్యవసాయం కోసం చేసే పరిశోధనలు భూమికి కూడా ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి.అవి ఫలిస్తే ఎడారి ప్రదేశాలలో కూడా పంటలు పండే అవకాశాలు మెరుగవుతాయి.

గ్రహాంతర వ్యవసాయంలో భారత్ కూడా ముందడుగు వేసింది.తిరువనంతపురం విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం రూపొందించిన క్రాప్స్ అనే చిన్న పెట్టెలో అలచందగింజలు ఉంచి సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో రెండు ఆకులు దశవరకూ పెంచారు.అమిటీ విశ్వవిద్యాలయం స్పేస్ పేలోడ్ లో పాలకూర కణజాలం అభివృద్ధి చేసారు.ఈ రెండు ప్రయోగాలు విజయవంతమవడంతో భారతీయ గ్రహాంతర వ్యవసాయానికి మైలురాయిగా నిలిచాయి. మరికొన్ని దేశాలు క్యాబేజీ,ఆవాలు కూడా పెంచారు.ఇప్పటికే భారత్ వ్యవసాయానికి ఉపయోగపడేలా ఇన్సాట్,రీసాట్ ఉపగ్రహాలనుప్రయోగించారు.అవి అనేక రకాల సమాచారాన్ని అందిస్తున్నాయి.భూమిమీద వ్యవసాయ ప్రాంతాన్ని కవర్ చేయడానికి రెండు ఉపగ్రహాలు అవసరమవుతాయని ఇస్రో చైర్మన్ చెప్పడం గమనార్హం.ఏదిఏమైనా భవిష్యత్తు లో గ్రహాంతర వ్యవసాయం వాస్తవరూపంలోకి రావడం ఖాయం.అక్కడ వ్యవసాయంతో పాటు ఆవాసానికి రెడీ అయ్యే రోజు అతి దగ్గరలో ఉంది.అంత మాత్రాన భూమిని నిర్లక్ష్యం చేయరాదు.భూమిని రక్షించుకుంటూ గ్రహాంతర వ్యవసాయం చేయడం మానవుడి జీవితంలో మైలురాయి అవుతుంది.అందుకోసం మన భావి తరాలను పరిశోధనా బాట పట్టిద్దాం.

(యం.వి.రామారావు, ప్రత్యేక ప్రతినిధి)

విజయసాయిరెడ్డి టార్గెట్ ఆ ఇద్దరే!

వైసీపీ మాజీ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు విజయ సాయిరెడ్డి 'కోటరీ' కామెంట్స్ సంచలనంగా మారాయి. వైసీపీలో ఈ వ్యాఖ్యలు పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఎన్నికల్లో ఓటమి తరువాత కొందరు వైసీపీ నేతలు ఇదే తరహాలో వ్యాఖ్యలు చేశారు. జగన్ కోటరీలో కీలక వ్యక్తులు టార్గెట్ చేశారు. జగన్ దీం లో కీలకంగా వ్యవహరించిన సాయిరెడ్డి సైతం ఇప్పుడు అదే రకమైన వ్యాఖ్యలు చేయటం పార్టీ కేడర్‌కు అంతు చిక్కకుం లేదు. దీని పైన జగన్ సైతం పార్టీ ముఖ్య నేతలతో సమావేశాలు చేసినట్లు సమాచారం. అసలు సాయిరెడ్డి టార్గెట్ చేసిన జగన్ కోటరీ నేతలెవరు.. సాయిరెడ్డి ఎవరి కోసం ఈ వ్యాఖ్యలు చేశారనేది రాజకీయ చర్చగా మారింది.

వైసీపీలో కలకలం

వైసీపీ మాజీ నేత విజయ సాయిరెడ్డి లిక్కర్ స్కాం పైన కీలక వ్యాఖ్యలు చేశారు. కసిరెడ్డి రాజశేఖర రెడ్డి ఈ లిక్కర్ స్కాం లో కర్త, కర్మ, క్రియ అని చెప్పుకొచ్చారు. ఈ కేసు విషయంలో మరింతగా తన వద్ద ఉన్న సమాచారం అవసరమైన సమయంలో ఇస్తానని పేర్కొన్నారు. దీని ద్వారా లిక్కర్ స్కాం వాస్తవమే అని ధోరణిలో సాయిరెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని వైసీపీలో చర్చ జరుగుతోంది. కాకినాడ పోర్టు కేసులోనూ సాయిరెడ్డి వైసీపీ ఎంపీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి పైన కీలక వ్యాఖ్యలు చేశారు. పోర్టు కేసులో అంతా విక్రమ్ రెడ్డి కేంద్రంగా జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సూత్రధారులు .. పాత్ర ధారులు వారేనని చెప్పటం వైసీపీ నేతలకు మింగుడు పడటం లేదు. ఇప్పుడు ఈ వ్యవహారం పైన కూడా వైసీపీలో చర్చ జరుగుతోంది.

జగన్ కోటరీ కారణంగానే తాను ఐదుకుకు



పడ్డానని సాయి రెడ్డి చెప్పుకొచ్చారు. ఆయన ఇప్పుడు జగన్ కోటరీగా టార్గెట్ చేస్తుంది ఎవరిని అనే చర్చ మొదల్కుంది. ఆయన ఉత్తర రాంధ్ర ఇంచార్జ్ గా ఉన్న సమయంలో ఆయన్ను తప్పించి.. వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలు అప్ప గించారు. అదే విధంగా ఎన్నికల్లో పార్టీ ఓటమి తరువాత వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా సాయిరెడ్డి ఉండగా.. ఆయన స్థానంలో సుబ్బారెడ్డిని నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. సాయిరెడ్డిని రాజ్యసభ ఫ్లోర్ లీడర్ గా పరిమంక చేశారు. ఈ నిర్ణయాలు ఆయన మనస్తాపానికి కారణమని పార్టీ ముఖ్య నేతల అభిప్రాయం.

వారిద్దరే లక్ష్యంగా

పార్టీలో సజ్జల రామకృష్ణారెడ్డితోనూ సాయిరెడ్డి కి గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. సజ్జల మాటకు జగన్ ప్రాధాన్యత ఇవ్వటం... ముఖ్య నేతలకు కలిసే అవకాశం దక్కలేదని ఎన్నికల ఫలితాల తరువాత పలువురు కీలక నేతలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. జగన్ కోటరీగా పేరున్న నేతలతో పాటు నాడు కీలక స్థానాల్లో ఉన్న అధికారులు పైన పార్టీ నేతలు గుర్రుగా ఉన్నారు. సాయిరెడ్డి నాడు వైఎస్సార్, ఆ తరువాత జగన్ కోసం పని చేశారని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. కేంద్ర - వైసీపీ మధ్య సంధాన కర్తగా వ్యవహరించారు. జగన్ కేసుల్లో జైలుకు వెళ్లారు. అలాంటి వ్యక్తిగే కోటరీ కారణంగా జగన్ తో దూరం అయ్యే పరిస్థితి ఏంటని వైసీపీ కేడర్ సోషల్ మీడియాలో పోస్టింగ్స్ పెడుతున్నారు. మరి సాయి రెడ్డి చెప్పినట్లు జగన్ తన కోటరీ విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు పార్టీలో ఆసక్తి కరంగా మారింది

పంచాంగం

ఆదివారం 16-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

తిథి : బ. విదియ సా. 4.59
నక్షత్రం : హస్త ప. 11.45
వర్జం : రా. 8.46 ల 10.34

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్
vspnews4@gmail.com
వాట్సప్ నంబర్ : 9100986585.

బ్రాండ్ ఎక్స్ పేరును అధిస్తాన్ గా ఎందుకు మార్చారో బహిర్గతం చేయాలి

అచ్చుతాపురం, (విశాఖ సమాచారమ్):- ఎంఒయు ప్రకారం 60వేల మందికి ఉపాధి కల్పించని బ్రాండెక్స్ కు కేటాయించిన వెయ్యి ఎకరాల్లో వినియోగించిన భూమి వెనక్కు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అర్.రాము, అచ్చుతాపురం మండల కన్వీనర్ కే. సోమినాయుడు డిమాండ్ చేశారు. ఎకరా రూపాయి చొప్పున వెయ్యి ఎకరాలు పొందిన బ్రాండిక్స్ యాజమాన్యం ఉపాధి కల్పన, కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయడంలేదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్రాండిక్స్ పేరుతో వెయ్యి ఎకరాలు పొంది, అధిస్తాన్ గా పేరు ఎందుకు మార్చిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అధిస్తాన్ పేరుతో చేయబోయే ఉత్పత్తుల వివరాలను వెల్లడించాలన్నారు. కారు చౌకగా భూమి తీసుకొని, పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించని బ్రాండిక్స్ నుంచి భూమి వెనక్కు తీసుకొని పేద రైతులకు పంపిణీచేయాలన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడా లని, ఇది మనందరి బాధ్యత అని జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారా యణ రావు సూచించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో సిబ్బందితో కలిసి పాల్గొన్నారు, కలెక్టర్ కార్యాలయ పరిసరాలను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనం నివశిస్తున్న, మరియు పనిచేస్తున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ప్రతి ఉద్యోగి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తను విడిదీసే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హానికరం అన్నారు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ప్రతి ఉద్యోగి నిషేదించాలన్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు సిబ్బందితొ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చెయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి బి.వి. రాణి, సూపరింటెండెంట్ ఎస్.వి.ఎస్. నాయుడు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానవతావాది జస్టిస్ ఆవుల సాంబశివరావు నేడు జయంతి

జస్టిస్ ఆవుల సాంబశివరావు న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మొట్టమొదటి లోకాయుక్త, హేతువాది, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్. రాడికల్ హ్యూమనిస్ట్ భారత సంఘాధ్యక్షుడు. ఇండియన్ సేషనలిస్ట్ పత్రిక సంపాదకులు. సాంబశివరావు 1917లో మార్చి 16వ తేదీన గుంటూరు జిల్లా మూల్పూరులో ఆవుల బాపమ్మ, అదియ్య దంపతులకు జన్మించారు .

సాంబశివరావు తొలినాళ్లలో, సమాజంలో బానిసత్వం, పేదరికం, వెనకబాటుతనం, అంధ విశ్వాసాలు ఇవన్నీ రూపు మాసిపోవాలంటే కమ్యూనిస్టు భావజాలమే శరణ్యం అని భావించినా, ఎం.ఎన్. రాయ్ స్ఫూర్తితో నవ్య మానవవాదాన్ని అవలంబించారు. మానవ సమాజంలో మానవతాన్ని వెలిగిస్తే చీకట్లు తొలగిపోతాయని భావించారు . బుద్ధుడి విశ్వ ప్రేమ, త్రిపురనేని రామస్వామి చౌదరి సంస్కరణ, హేతువాద భావాలు ఆయన ఆలోచనలకు ఫునాదులు వేశాయి. అరమ్యేళ్లకు పైగా ఏ పదవిలో ఉన్నా, ఏపోట ప్రసంగించినా, మానవతాన్ని, శాస్త్రంతో మిళితం చేసి పనిచేశారు. పాలెర్లతో పాటు తనని కూర్చోబెట్టి అన్నం పెట్టిన తల్లి మంచి మానవతావాది అన్నారు.

సాంబశివరావు అవసరమైతే తప్ప ఇంగ్లీషు మాట్లాడేవారు కాదు. లోకాయుక్తగా ఆయన తెలుగులో అందుకొన్న ఫిర్యాదులకు తెలుగులోనే తీర్పులు చెప్పే విధానం ప్రవేశపెట్టారు. ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రి అయ్యాక తెలుగు భాషా సాహిత్యాలు, కళలు, చారిత్రక వికాసానికి ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు వెనుక ఆయన కృషి ఉంది. తెలుగు విద్యార్థి పత్రికలో రెండు దశాబ్దాలకు పైగా శీర్షికను కొనసాగించారు . తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆవుల సాంబశివరావు 88 యేళ్ల వయసులో 2003 జూలై 27న హైదరాబాదులో కన్నుమూశారు.

త్రిపురనేని రామస్వామి పునరుజ్జీవపథం - 1997, యుగపురుషుడు, కందుకూరి వీరేశలింగం, నవభావన వీరి రచనలు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

విద్యుత్ ఛార్జీలపై ప్రభుత్వ ప్రకటన హర్షణీయం

కొణతాల వెంకటరావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లు కమిషన్ కోసమే విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారం ప్రజలపై వేసి వివిధ ఛార్జీల పేరిట 32 వేల కోట్లు విద్యుత్ వినియోగదారులపై బాధుడే బాదుడు చేశారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జగన్ పై మండిపడ్డారు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు చేయడం వల్ల విద్యుత్ వినియోగదారులపై పదిసార్లు ట్రూ అప్ ఛార్జీలు ఇంధనం సర్దుబాటు ఛార్జీలు రకరకాల పేర్లతో మోయలేనంత భారాన్ని వేయడంతో నేడు కూటమి ప్రభుత్వంపై అదనపు భారం పడిందని 9 నెలలు కాలంలోనే పరిస్థితిని గాడిలో పెట్టారని, ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వచ్చే నాలుగేళ్లలో విద్యుత్ వినియోగదారులపై ఛార్జీల భారం పెంచమని ప్రజలకు శాసనసభ ద్వారా హామీ ఇచ్చారని వెంకటరావు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం 30 సంవత్సరాల క్రితం సంస్కరణలు తీసుకువచ్చింది, ఈ ఫలితాలను సొమ్ము చేసుకున్న కాంగ్రెస్ పార్టీ 2004లో ఉచిత విద్యుత్ పేరుతో తిరోగమనంలోకి ఈ రంగాన్ని తీసుకెళ్లింది, రాష్ట్ర విభజన తర్వాత లోటు విద్యుత్తును పూడ్చి 2018 నాటికి మిగులు విద్యుత్ స్థాయికి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకు వచ్చిందని వెంకటరావు అన్నారు. గత ఐదేళ్లలో అరాచక ప్రభుత్వం మళ్లీ విద్యుత్ రంగాన్ని తిరోగమనం%%%లోకి తీసుకువెళ్లిందని , కమీషన్ కోసం పీపీఏలను రద్దు చేసుకుని, కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ వినకుండా, గత ప్రభుత్వంతో పిపిఏలు ఒప్పందం చేసుకున్న వారు హైకోర్టును ఆశ్రయించారని, వైసీపీ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన మొందిగా ముందుకు వెళ్లి అన్యాయంగా ప్రజల సొమ్మును 9000 కోట్ల రూపాయలు ఒప్పందాల రద్దుకు చెల్లించి ప్రజలపై భారం వేసారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించిందని, యూనిట్ కొనుగోల ధరను 5.16 రూపాయల నుండి 4.80 రూపాయలకు తగ్గిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయని, జగన్ రెడ్డి అసమర్థత వల్ల 62,826 కోట్ల అప్పు, ఇప్పుడు 1,12,422 కోట్లకు పెరిగిందని, అయినప్పటికీ ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన కరెంటును సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దానికి తగిన విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూర్య ఘర్ పథకానికి ఇన్నున్న సబ్సిడీకి అదనంగా కూటమి ప్రభుత్వం టీసీలకు 20000 వేలు ఇచ్చి మొత్తం 80 వేల రూపాయలు సబ్సిడీగా చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని, అలాగే ఇతరులకు 60000 సబ్సిడీ, ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానల్, దీని అందరూ వినియోగించుకోవాలని విద్యుత్ బిల్లులు ఆదా అవుతుందని, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు 5 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేయని, దీని ద్వారా 3 లక్షలు70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ ఆర్డనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ పాల్గొన్నారు.

టి.సి.ఎస్, యాక్సెంచర్, సి.ఎస్.ఐ బిగ్గజాలతో డైట్‌లో

ఎన్.సి.టి.సి.టి.-2K25 జాతీయ సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో సి.ఎస్.ఈ. విభాగం మరియు సి ఎస్ ఐ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలోమార్చ్15న "నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ బ్రిండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీ - 2825" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా టాటా కన్సల్టన్సీ సర్వీసెస్ లో లీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ మరియు గ్లోబల్ హెడ్ ఆఫ్ టెక్నాలజీ అడ్వైజరీ బాల ప్రసాద్ పెద్దీ, అసోసియేట్ డైరెక్టర్ యాక్సెంచర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ డాక్టర్ సురేష్ అడిగా, హెడ్ అకాడమిక్ అండ్ ఇండస్ట్రీ కౌన్సిల్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు చీఫ్ స్ట్రాటజీ అండ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, డెల్లా మార్చ్ టెక్నాలజీస్ చంద్రశేఖర్ దశక పాల్గొన్నారు. ఎన్.సి.టి.సి.టి. ప్రత్యేక అతిథి బాల ప్రసాద్ పెద్దిగారి మాట్లాడుతూ గవర్నమెంట్ ఇన్నిటిటిట్స్ లో భాగంగా సెంట్రల్ ఆఫ్ ఎక్సలన్స్ స్థాపించాలాన్నారు. దీనిలో భాగంగా స్టేట్ గవర్నమెంట్ టీస్ టిక్ సదస్సు నిర్వహించి వివిధ కార్యక్రమాలు చేసారని కొనియాడారు. ఫాకల్టీ, విద్యార్థులు రీసెర్చ్‌లో భాగస్వాములు అవుతునందుకు తమకు సంతోషం గా ఉందని తెలిపారు.

ఎన్.సి.టి.సి.టి. మరొక ప్రత్యేక అతిథి డాక్టర్ సురేష్ అడిగా మాట్లాడుతూ హూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు తమ సంస్థ యందు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈలాంటి కాన్ఫరెన్స్ నిర్వహించటం వలన వారి యొక్క ఆలోచనలు అవిష్కరణలు అభివృద్ధి చేసుకోవటానికి ఉపయోగపడతాయి అని చెప్పారు.

హెడ్ అకాడమిక్ అండ్ ఇండస్ట్రీ కౌన్సిల్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా చంద్రశేఖర్ దశక డైట్ సి .ఎస్.ఐ. స్టూడెంట్ చాప్టర్ ద్వారా విద్యార్థులకి అకాడమిక్ కెరియర్ లో ఉపయోగపడే టెక్నికల్ అక్షివిటీస్ కండక్ట్ చేస్తున్న డైట్ సి .ఎస్.ఐ. స్టూడెంట్ చాప్టర్ కోఆర్డినేటర్స్‌ని అభినందించారు. సి.ఎస్.ఐ చాప్టర్ ద్వారా విభిన్న కార్యక్రమాలకు సహకారం అందిస్తానని తెలిపారు. డైట్ వైస్రన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మన దేశంలోనే కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం లో అత్యుత్తమమైన ప్రొఫెషనల్ బాడీ అని మరియు 2010 నుంచి మన డైట్ లో చురుకుగా పుంటూ వివిధ అవార్డ్స్ కైవసం చేసుకుందని తెలిపారు. సమాజానికి ఉపయోగ పడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సి.ఎస్.ఐ స్టూడెంట్ చాప్టర్ కో-ఆర్డినేటర్స్ కు సూచించారు. జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాల నుంచి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఫాకల్టీ మరియు విద్యార్థులను ప్రశంసించారు. ప్రస్తుతం ఐ టి రంగం లో చాలా అవకాశాలు వున్నాయని వాటిని సర్లిన వద్దతిలో విద్యార్థులు ఉపయోగించుకోవాలి అని చెప్పారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ పరిశోధన ఒక నిరంతర ప్రక్రియ అని ప్రస్తుత పరిస్థితుల్లో అధ్యాపకులు విద్య బోధన తో పటు పరిశోధనకు కూడా తగినంత సమయం కేటాయించాలిసిన అవసరం చాల ఉన్నదని పేరుకొన్నారు. ప్రతి నెల విద్యార్థులకి ఉపయోగపడే కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఐటువంటి సదస్సులో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు నేటి పరిశోధనలతో పరిచయం ఏర్పడటమే కాక, నూతన విషయాల పట్ల అవగాహన ఏర్పరచుకునే అవకాశం దొరుకుతుంది అని వివరించారు.

ఎన్.సి.టి.సి.టి కన్వీనర్ డాక్టర్ కె. సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు కాన్ఫరెన్స్, వర్కుషాప్స్ మరియు సాంకేతిక కార్యకలాపాలు నిర్వహించటం వలన ఉద్యోగ అవకాశాలు పెరుగుపడతాయని, రీసెర్చ్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ వలన నిరుద్యోగ శాతం తగ్గించవచ్చని తెలిపారు. ఈ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ లో జరుపుతున్నామని మరియు వివిధ కళాశాలలా నుండి 250 పైగా కాన్ఫెరెన్స్ పేపర్స్ వచ్చాయి అని వాటిలో ఉత్తమమైన 170 కాన్ఫరెన్స్ పేపర్స్ నీ ఎంపిక చేశామని, వాటిలో బెస్ట్ పేపర్ కి 2000/- రూపాయలు నగదు బహుమతి అందిచామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథులు చేతుల మీదుగా కాన్ఫరెన్స్ ప్రెసిడింగ్ రిలీజ్ చేయటం మరియు ఈ కాన్ఫరెన్స్ దిగ్విజయంగా జరగటానికి సహకరించిన సి యస్ ఐ వాలంటీర్స్ కి జ్ఞాపికలు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం లో సి యస్ ఐ విద్యార్థిని చందిని శాస్త్రీయ నృత్యం తో అందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి సెషన్ చైర్స్ గా డా. ఎం శ్రీనివాసరావు, డా. కె. ఎస్ ఈశ్వర రావు, డాక్టర్ పి పూర్ణ ప్రియ, డా. బి సతీష్, శ్రీమతి పి భారతి, డా. బి అంజని కుమార్ మరియు డా. రమణ కుమార్ జోగా వ్యవహరించారు. డాక్టర్ కె. ఎస్ ఈశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రెసెంటేషన్ చేసిన పేపర్లు చాలా పరిజ్ఞానం కలిగి ఉన్నాయని చెప్పారు .

ఈ కార్యక్రమం లో పేపర్స్ ప్రెసెంట్ చేసిన విద్యార్థులు వివిధ విభాగాధిపతులు, సి.ఎస్.ఐ కో- ఆర్డినేటర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాన్యశ్రీ కాన్షిరామ్‌కు ఘన నివాళి

తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్):- బహుజన రాజ్య సాధకుడు, సామాజిక న్యాయ సిద్ధాంతకర్త బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ 91వ జయంతి కార్యక్రమంను పైదిమెట్ట గ్రామం లో దిగ్విజయంగా జరిగినది.

ఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ కాన్షిరాం వలె ఉద్యమ పోరాట లక్షణాలను యువత పుణికి పుచ్చుకోవాలని తెలియ జేశారు. నాడు ఉత్తర ప్రదేశ్‌లో ఒక దళిత జాతి వ్యక్తిని సీఎంగా చేసి, పార్లమెంట్లో చక్రం తిప్పిన ఘనత కాన్షిరామ్‌కి దక్కుతుందన్నారు. తన రాజకీయ వారసురాలిగా మాయావతిని ప్రకటించారు.

కాశ్మీర్ పంజాబ్ బీహార్ మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్ భారతదేశం మొత్తం సైకిల్ యాత్ర చేపట్టిన ఘనత కూడా కాన్షిరామ్ కే దక్కుతుంది. బహుజన సమాజ్ పార్టీని ఈ దేశంలో నాల్గొవ జాతీయ పార్టీగా భారతదేశం గుర్తించింది.

ఓట్లు మావి - సీట్లు మీవా అనే నినాదం ఉత్తరప్రదేశ్లో కాన్షిరామ్ ని అందలం మెక్కిస్తాయి. ప్రధానమంత్రి, రాష్ట్రపతి స్థానం వరకు పోటీకి వెళ్ళాడు.

ఈ అఖండ భారత దేశంలో సంత్ శిరోమణి రవిదాస్ గురూజీ మహారాజ్, బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్, పూలే, కాన్షిరాం యొక్క జీవిత చరిత్రలను యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జొన్నకూటి.ప్రమోద్ కుమార్, దున్న దుర్గారావు, పసలపూడి ఆశీర్వాదం, గెద్దం రాజు, పసలపూడి పులి, కొప్పాక అంతోన్ రాజు, జొన్నకూటి జార్జి, పసలపూడి ఆశా ప్రవీణ్, కొల్లి చిన్న బాబు, కొదమంచిలి విమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కార్పొరేటర్ శ్రీనివాస్

పరవాడ, (విశాఖ సమాచారమ్):- జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లంకెలపాలెం జంక్షన్ లో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా శనివారం స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని షాపుల యజమానులకు ప్లాస్టిక్ నిషేధించబడినదని, అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకొన బడతాయని అన్నారు. ముఖ్యంగా వర్తకులు అందరికీ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే జంక్షన్లో ర్యాలీగా బయలుదేరి అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సిబ్బంది, వర్తకులు, తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- లేగ దూడల పెంపకంలో జాగ్రత్తలను పాటించటం వల్ల లేగ దూడల ఆరోగ్యకరంగా ఎదుగుతాయని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవిచంద్ అన్నారు. బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేటలో పశు సంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలు 42 లేగ తోటలను రైతులు తీసుకువచ్చారు. ఈ ప్రదర్శనలో మొదట మూడు స్థానాలకు బహుమతులను అందించారు. మొదటి బహుమతి రాపేటి సత్యనారాయణ, రెండవ బహుమతి రాపేటి సన్యాసినాయుడు, మూడో బహుమతి శిలపర శెట్టి మహాలక్ష్మి నాయుడు లేగదొడ్లకు వచ్చాయి. ఈ పోటీకి తీసుకువచ్చిన రైతులకు కన్సొలేషన్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా రవిచంద్ మాట్లాడుతూ పేయ్యి పుట్టిన పది రోజులకు ఒకసారి నట్టల నివారణ మందును చేయటంతో పాటు ప్రతి నెలకు ఒకసారి ఆరు నెలలపాటు నట్టల నివారణ మందును చేయాలని తెలిపారు. ఆవు గేదలు 60 రోజుల నుండి 90 రోజులలోపు దూడికట్టే ఇంజక్షన్ చేయించడం వల్ల చుడి కట్టే శాతం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు లవణ మిశ్రమం ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, వద్దాది పశువైద్యాధికారి కె. వాళ్ళవి, స్థానిక నాయకులు దొట్టి కిషోర్, ఎంపీటీసీ బాలకృష్ణ, రాజారావు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

వడ్డాది వెంకన్న 152 వ కల్యాణ మహోత్సవాలు లో రంగుల రంగేళి 'హెూలీ'



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- వద్దాది వెంకన్న 152 వ కల్యాణ మహోత్సవాల ఆఖరి రోజైన నాగావళ్లి హెూలీ పూర్ణిమ సందర్భంగా శుక్రవారం రంగుల రంగేళి తో సంబరాలు జరుపుకున్నారు. అత్యంత ఆనంద ఉత్సాహాలు మధ్య చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని హెూలీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు కలియుగ దైవం వెంకటేశ్వరుని కళ్యాణం అనంతరం ఐదవ రోజున నాగవళ్లి వసంతోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ. కాల క్రమేణ రంగుల రంగేళీ గా రూపాంతరం చెందినదని నానుడి. గుడ్ ఫ్రైడే శుక్రవారం సెలవు దినం కావడంతో ఆడ, మగ చిన్న, పెద్ద తారతమ్యాన్ని మరిచి ఒకరిపై ఒకరు రంగుల జల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తో ఆనందంగా గడిపారు.

ఘనంగా మంత్రి సంధ్యారాణి జన్మదిన వేడుకలు

సాలూరు, (విశాఖ సమాచారమ్):- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జన్మదిన వేడుకలు క్యాంప్ కార్యాలయంలో రాజకీయ నాయకులు, అధికారులు , కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సాలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి), వార్డు కౌన్సిలర్స్, పట్టణ రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. సాలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేశ్వరరావు మండల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. మక్కువ మండలం పార్టీ అధ్యక్షులు కుల్లా వేణుగోపాలరావు నాయుడు మండల నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మెంటాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, సీనియర్ నాయకులు కుంచపు వెంకటరమణ, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అందరూ శు భాకాంక్షలు తెలియజేశారు.

మీకే ఈ మాట

పక్షుల్లారా
జంతువులారా
సున్నిత మనసుల్లైన మీరు
మనుషులను
అర్థం చేసుకోవడానికి
ప్రయత్నించి
సమయాన్నిజి
వృధా చేసుకోకండి

వాళ్ళు
విచిత్రమైన వాళ్ళు
అని
చెప్పడానికి
ఏ ఎల్లలూ సరిపోవు
అంతటి ఘనులు వారు

మర్యాదను ఆశించి
అది లభించకుంటే
ఇతరుల మర్యాదను
నులిమేస్తారు

ప్రేమను ప్రేమతోనే
దాడి చేసే అరివీర భయంకరులు
ఏ మేరకు సమ్మతో తెలీదు

చాలా సునాయాసంగా
నిర్లక్ష్యం చేసేస్తారు
ఎలాంటి వారినైనా
అదేదో హక్కు అన్నట్లు
ఎంతటి మనసునైనా
తుంచేస్తారు

అన్వేషణకు
బయలుదేరి
తీరా అదేంటో తెలీక
దొరికిందానినీ
దక్కించుకోవడం తెలీని
విడ్డూర జీవులే
ఈ మనుషులు

ఒకప్పుడు నచ్చిందే
మరి కొంత కాలానికి
నచ్చలేదని పక్కకు తప్పుకోక
అప్పటి వరకూ నచ్చిందీ
చెత్తంటూ
తీసి పారేస్తారు
నోటికొచ్చినట్లల్లా
మాటలు రువ్వుతారు

నమ్మకద్రోహం
చేయడానికి
ఏ మాత్రం
ముందు వెనుకకు
ఆలోచించరు

అందుకే అంటున్నా
మనుషులను
అర్థం చేసుకోవడానికి
ప్రయత్నించి
మీ మీ అమూల్య సమయాన్ని
వృధా చేసుకోకండి
మీరు కలిసిమెలిసి ఉండండి
ఆనందంగా గడపండి

– యామిజాల జగదీశ్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ధర్నా

అనకాపల్లి, (విశాఖ సమాచారామ్ ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం బెట్టోర్లింగ్ ఉద్యోగుల ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని ఆలోచన విరమించాలని శనివారం అనకాపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద గ్రేటర్ విశాఖ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఆప్కాస్ రద్దు చేసే ఆలోచన విరమించాలని, బెట్టోర్లింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని నినాదాలు చేసి డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. శంకరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్, బెట్టోర్లింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి, థర్డ్ పార్టీ కాంటాక్ట్ కి ఇవ్వాలని ఆలోచన చేయడం కార్మికుల ఆందోళన గురవుతున్నారు. అన్నారు. దీని వలన ఆప్కాస్ లో ఉన్న ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని, రాష్ట్ర ప్రభుత్వానికి ఆప్కాస్ రద్దు చేసే ఆలోచన ఉంటే కాంట్రాక్ట్, బెట్టోర్లింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఒక మాట గెలిచిన తర్వాత మరొక మాట మాట్లాడడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. ఆప్కాస్ నిర్వహణకు కార్మికుల జీతాల నుండి ఒక శాతం కేటాయిస్తున్నారని, ఇప్పుడు మంత్రివర్గం థర్డ్ పార్టీ కాంటాక్ట్ ఇచ్చి కార్మికులు జీతాల నుండి నాలుగు శాతం కేటాయించాలని నిర్ణయించారని దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 15 వందల కోట్ల రూపాయలు భారం పడబోతుందని, ఇది రాజకీయ నాయకులు ,కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికే ఆప్కాస్ రద్దు చేస్తున్నారని, కావున దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, అందర్నీ తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులు లేక పని భారం విపరీతంగా పడుతుందని, కార్మికుల సంఖ్య పెంచాల్సిన అధికారులు నీమ్మకు నీరెత్తకుండా ఉన్నారని అదనంగా కోత్తగా 250 కార్మికులను పెంచాలని కోరారు. మలేరియా కార్మికుల్ని తొలగించారని దీనివలన విపరీతంగా దోమలు కూడా పెరిగాయని. కార్మికులపై భారం పడుతుంది .కావున తక్షణమే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని. బకాయి జీతాలు వంటివి చెల్లించాలని. ఈ, పిఎఫ్ సమస్యలు పరిష్కారం చేయాలని, లేకపోతే భవిష్యత్తులో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వక్ష కార్యదర్శులు యర్రంశెట్టి శివ కుమార్, నిమ్మకాయల అజయ్, మంగళగిరి సంతోష్ , శింగంపల్లి నూకరాజు, బొమ్మాల రాము , వై.శ్రీను, జలగడుగుల వరప్రసాద్, సింగంపల్లి బుజ్జి, ఎస్. రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది వెంకన్న నాగవల్లి ఉత్సవానికి వేలాదిగా పోటెత్తిన భక్త జన సందోహం

అంగరంగ వైభవంగా స్వామివారి ఉత్సవం

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాగవల్లి సందర్భంగా భక్తజనంతో పోటెత్తింది. వేకువజాము నుండే భక్తుల రాకతో క్యూలైన్లన్నీ కిక్కిరిసాయి మెట్ల మార్గాలు రోడ్డు మార్గాలుతో గిరిజాంబగిరి కిక్కిరిసింది. భక్తుల సమా వెంకటేశాయ, గోవింద నామ స్మరణతో ఆలయం మారుమ్రోగిందిస్థానిక నాలుగురోడ్ల కూడలి నుండి కొండ వరకు రోడ్లన్నీ భక్తులతో కిక్కిరిశాయి. గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. బంధు మిత్రులు రాకతో గ్రామంలో సందడి నెలకొంది. ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా కొంతసేపు బిఎన్ రోడ్డు వద్ద వాహనాలను నిలిపివేశారు. ట్రాఫిక్ ను ఎక్కడికక్కడ క్రమబద్ధీకరించారు. భక్తులకు స్థానిక యువజన సంఘాలు, కాలనీవాసులు ఎక్కడికక్కడ తమ సొంత నిధులతో పులిహోర ప్రసాదం మజ్జిగ వాటర్ ప్యాకెట్లు వితరణగా అందించారు. కొండ దిగువన భక్తులకు అన్నదానం చేశారు. బయట నుండి వచ్చే భక్తులపై వసంతం, రంగులు జల్లకుండా, గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర దివాన్ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం ఒక గ్రామంలో నిర్వహించాల్సి ఉంది. కానీ దీని విరుద్ధంగా తాడి ప్రజలను రాంకీ హాబ్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తాడి ప్రజలను రమ్మని. అధికారులు చెప్పడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కాలుష్య కారకమైన గ్రామంలో నిర్వహించవలసిన ఆంధ్ర దివాన్ స్వచ్ఛత కార్యక్రమం ఒక కార్పొరేట్ కంపెనీలో ఫార్మా డెవలపర్ దగ్గర నిర్వహించడం మంచిది కాదని కాలుష్యమైన గ్రామంలో నిర్వహించాలని గ్రామంలో ప్రజలు తీవ్రమైన జబ్బులతో అల్లాడుతున్నారని గ్రామాన్ని తరలిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో గ్రామాల అభివృద్ధి లేకపోవడంతో ఫార్మా కాలుష్యం ఒకవైపు దోమలు తో మరోవైపు ప్రజల అల్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని వెంటనే తరలించడానికి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అధికారులు కార్పొరేట్ సంస్థలకు ఆంధ్ర దివాన్ నిర్వహించడం కాకుండా గ్రామాల్లో నిర్వహించాలని అన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు పరిశ్రమల్లో నిర్వహిస్తారని, తాసిల్దార్ ఎంపీడీవోలు గ్రామాల్లో నిర్వహించాలని ప్రజల అభివృద్ధి కోసం ప్రజల ఆరోగ్యాల కోసం కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కందేపల్లి లక్ష్మి, పార్వతి, రమణమ్మ, తాడి ప్రజలు పాల్గొన్నారు.

ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చెయ్యాలి

కృపాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సంయుక్త డిమాండ్

విజయవాడ, (విశాఖ సమాచారమ్):- రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం చెయ్యడానికి జాప్యం చేస్తున్నందున మాదిగ,రెల్లి అనుబంధ కులాల ప్రజలు వర్గీకరణ ప్రకారం అడ్మిషన్లు పొందే అవకాశాలు లేకుండా,మరో విద్యా సంవత్సరం (2025 - 2026) కూడా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది.

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తన నివేదికను తేదీ 11/3/2025న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ననుసరించి రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల చట్టం చెయ్యకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నది.ఇది సరైంది కాదు.

సాంకేతిక కారణాలను,సమాచార లేమిని పంటి అంశాలను కారణాలను చూపి, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేయరాదని గత ఆగస్టు ఒకటో తేదీన సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం తన తీర్పులో వెల్లడించిన అంశాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రికి గుర్తు చేస్తున్నాము.

రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ నివేదిక సమర్పించాక,మరలా కమీషన్ కాల పరిమితిని నెల రోజులు పొడిగించడం,ఈ నివేదిక పై బడుగురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించడం కానీ గమనిస్తే, వర్గీకరణ చట్టాన్ని చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చెయ్యడానికేనని స్పష్టమవుతున్నదని మేము భావిస్తున్నాము.

నివేదికలోని అంశాల మంచీ చెడుల పరిశీలనార్థం రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ నివేదికను సంబంధిత ఎస్సీ కులాల ప్రజలు,సంఘాలు, నాయకులు,విద్యావంతులు, ప్రతినిధులకు బహిరంగపరచాలని ఈ సందర్భం గా మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

2018 లో గజెట్లో ప్రచురింపబడి, ఇప్పటికి తాజాదైన 2011 నాటి భారత జనాభా గణాంకాలననుసరించి,ఎస్సీ జనాభాను రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ పరిగణన లోకి తీసుకోవాలి.తెలంగాణ రాష్ట్ర కమీషన్ కూడా ఇదే పద్ధతి అనుసరించిందని కూడా మిశ్రా కమీషన్ కు,రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా మేము గుర్తు చేస్తున్నాము.

మరీ ముఖ్యంగా, ఎస్సీ జనాభాను జిల్లా యూనిట్ గా తీసుకోరాదు, ఎస్సీ జనాభాను రాష్ట్రాన్ని మాత్రమే యూనిట్ ప్రాతిపదికగా తీసుకోవాలి.ఇలా పరిగణిస్తేనే, ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన మాదిగ,రెల్లి అనుబంధ కులాల వారికి,ఇతర ఎస్సీ చిన్న కులాల వారికి ఉద్యోగ నియామకాల్లో న్యాయం జరుగుతుందని, మిశ్రా కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం గమనించాలని మేము ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు జాప్యం చేస్తున్న కూటమి రాష్ట్ర ప్రభుత్వంతో, వర్గీకరణ వ్యతిరేకుల ప్రయోజనాలతో రాజీపడి,మౌనం వహిస్తున్న మంద కృష్ణ వైఖరిని ఈ సందర్భంగా మేము ఖండిస్తున్నాము.

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ చట్టం చెయ్యడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని మాదిగ,రెల్లి అనుబంధ కులాల వారికి రానున్న 2025-26 విద్యా సంవత్సరంలోనే అడ్మిషన్లలో న్యాయం జరిగేలా, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో సత్వర న్యాయం జరపాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మేము విజ్ఞప్తి చేసారు.

తారకరామా కాలనీలో నూతన జడ్పీ పాఠశాలను ప్రారంభించిన పీలా గోవింద్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామం తారకరామా కాలనీలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ సహకారంతో రూ. 1కోటి 52 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మళ్ళ సురేంద్ర కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేయడంతోనే పాఠశాల స్థలాన్ని వైకాపా పాలనలో కబ్జాదారుల నుండి కాపాడమని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ విద్యా బోధన కోసం ఎల్ఈడి స్క్రీన్లను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అశోక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

సుమారు 2500 వరకు వైద్యం పరీక్షలు ఉచితం

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలం ప్రత్తిపులంక గ్రామంలో అశోక హాస్పిటల్ నందు ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అశోక్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ,ఎక్స్-రే, హేమోగ్లోబిన్ , బి.ఎం.డి (ఎముకుల సాంద్రత పరీక్ష) ,థైరాయిడ్ (హార్మోన్లకు సంబంధించిన పరీక్ష), న్యూరోపతి పరీక్ష (కాళ్ళ తిమ్మిర్లు మంటలు) , జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ తదితర సేవలు ఉచితంగా చేస్తామని, 2500/- రూపాయలు విలువ చేసే వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడునని డా.అశోక్ కుమార్ తెలిపారు.

నాగవల్లి లో రంగుల రంగేళి "హొలీ"

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- వడ్డాది వెంకన్న 152 వ కళ్యాణ మహోత్సవాలు ఆఖరి రోజైన నాగవల్లి హొలీ పూర్ణిమ సందర్భంగా శుక్రవారం రంగుల రంగేళి తో సంబరాలు జరుపుకున్నారు. అత్యంత ఆనంద ఉత్సాహాలు మధ్య చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని హొలీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు కలియుగ దైవం వెంకటేశ్వరుని కళ్యాణం అనంతరం బదవ రోజున నాగవల్లి వసంతోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ. కాలక్రమేణ రంగుల రంగేళీ గా రూపాంతరం చెందినదని నానుడి. గుడ్ ఫ్రైడే శుక్రవారం సెలవు దినం కావడంతో ఆడ, మగ చిన్న, పెద్ద తారతమ్యాన్ని మరిచి ఒకరిపై ఒకరు రంగుల జల్లుకుంటూ హెలీ శుభాకాంక్షలు తో ఆనందంగా గడిపారు.

జిల్లా ప్రత్యేక అధికారితో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ భేటీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):- పార్వతీపురం మన్యం జిల్లాను ప్రత్యేకాధికారి డా. నారాయణ భారత్ గుప్తా పర్యటనకు రాగా, ఆయనను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఆయన జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు.

కేంద్రీయ విద్యాలయం కి శాశ్వత భవన నిర్మాణాలు చేపట్టాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- కేంద్రీయ విద్యాలయం కి శాశ్వత భవన నిర్మాణాలు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె లోకనాథం డిమాండ్ చేశారు. అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేస్తూ గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. అనకాపల్లి ఉడ్ పేట పాఠశాల ప్రాంగణంలో గతంలో భవనాలు, తరగతి గదుల్లో 2024 -25 విద్యా సంవత్సరం నుంచి తరగతులు అరంభిస్తామన్నారు. కానీ ప్రజాప్రతినిధులు, పాలకుల అసమర్థత వలన అది కార్యరూపం దాల్చలేదు. మరి తః 2025-26 సంవత్సరానికైన కేంద్రీయ విద్యాలయం కి శాశ్వత భవన నిర్మాణాలు చేపట్టి తరగతులు నిర్వహించే పరిస్థితి కనబడలేదు. అనకాపల్లి మండలం సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేటలో సర్వే సంఖ్య 511 కేటాయించిన పది ఎకరాల స్థలంలో శాశ్వత భవన నిర్మాణాలు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె లోకనాథం డిమాండ్ చేశారు శుక్రవారం అచ్చియ్యపేట గ్రామంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం కేటాయించిన స్థలంలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 కోట్లు 74 లక్షలు రూపాయలు కేటాయించారని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, 25% స్థిరాస్తులకు ఇవ్వాలని, భూమి కోల్పోయిన నిర్వాసితులకి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

అనకాపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం హయాంలో శ్రీకారం చుట్టారని, కేటాయించిన స్థలంలో రూ.20 లక్షలతో వంతెన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ స్థలంలో విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు కోసం రూ. 6 లక్షలు వెచ్చించారు. రూ. 9 లక్షలతో ప్రాంగణంలో తుప్పలు, చెత్తాచెదారాలు తొలగించారు. స్థలంలో తొలగించిన చెట్లకు రూ. 4. 20 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు ప్రకటించారని అయినప్పటికీ దాని ఆచరణలు తదుపరి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అనకాపల్లి ఎంపీగా బిజెపి నుంచి సీఎం రమేష్ ఎన్నికయ్యారని అయినప్పటికీ ఎంపి చాలా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు కేంద్రీయ విశ్వవిద్యాలయం తీసుకొస్తామని ఎన్నో కబుర్లు చెప్పి గెలిచిన తర్వాత పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూములను పెద్దలు కాలేయానికి ప్రయత్నిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ స్థలంలో కేంద్రీయ విద్యాలయం కట్టకపోతే ఆ భూములను రైతులకి వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్మించిన జగనన్న కోలనీలను పరిశీలించారు. ఈవి అసంతృప్తిగా ఉన్నాయని, వీటిని వెంటనే అభివృద్ధి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పాల్గొన్నారు

పోడు భూమి పట్టాలు రైతులకు ఇవ్వాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్):- అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం బొందం కొత్త వలసలో ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా ప్రజాల సమస్యలు అడిగి తెలుసు కొంటున్న సిపిఎం నాయకుల బృందం సిపిఎం పార్టీ మండల నాయకులు గత్తుం బుజ్జి బాబు టి. జోషి మాట్లాడుతూ కొత్త వలస గ్రామంలో నివాసం ఉంటున్నా గిరిజన కుటుంబాలు స్వాతంత్రనికి పూర్వం నుండి తర తరాలుగ కొత్తవలస గ్రామంలో కొండ పోడు సాగు చేస్తూ కొండ భూమి మీద ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. 2006అటవీ హక్కుల చట్టం ప్రకారం గ్రామంలో ఉన్న ప్రతి రైతు కొండ పోడు పట్టాలకు అర్హులు. గత ప్రభుత్వ కాలంలో వివిధ డి ఎల్ సి ల్లో రైతులు తమ సాగు చేస్తున్న కొండ భూములకు ఆర్ఓఎఫ్ఆర్, ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులతో జాయింట్ సర్వేలు చేయించుకొన్నారు.పై స్థాయిలో ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం తెలుపడంతో పట్టాలు పంపిణీ నిలిపి వేశారు. అన్ని విధాలుగా అర్హులైన కొత్త వలస గ్రామస్తుల కొండ పోడు పట్టాల దరఖాస్తులను ఫారెస్ట్ అధికారులు అభ్యంతరలు తెలుపడంతో గత ప్రభుత్వం కొండ పోడు పట్టాలకు ఇస్తున్న అనేక సంక్లేష్ట పథకాలు పొందా లేక పోయారు. ఎన్ని డి ఎల్ సి సమావేశాల్లో రైతులు సర్వేలు చేయించుకొన్న ఫారెస్ట్ అధికారుల్లో మార్పు రాకపోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో వాస్తావా విషయాలు పరిశీలించకుండా తిరస్కరిస్తుండటంతో రైతులు తమ బాధలు ఎవరికీ చెప్పాలో అర్థం కాక ఒకటి రెండు సార్లు పాడేరు ఐటిడిఎ పి ఓ కు స్పందన కార్యక్రమంలోకూడ విన్నాడు చేసారు. 2.0 ద్వారా గతం నుండి ఎటువంటి ఇల్లు పొందని కుటుంబాలకు సర్వే చేసి ప్రతి ఒక్క కుటుంబానికి పక్క ఇల్లు మంజూరు చేయాలి ఇళ్ల సర్వే గడువు ముగింపు దగ్గర పడుతుండటంతో నత్త నడకన 2.0 సర్వే చేస్తుండటం వలన అర్హులైన కుటుంబాలు మేము ఎక్కువ సర్వేలో దూరం అయిపోతామా అని ఆందోళన చెందుతున్నారు. ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలతో బొందం గ్రామ సచివాలయానికి వెళ్లె రోడ్డు పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి.ఈ సమస్యలను

కొత్తగ ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం సంబందిత అధికారులు స్పందించి తాత ముత్తతల కాలం నుండి కొండ పోడు భూమిని నమ్ముకొని బ్రతుకుతున్న గిరిజన రైతులకు కొండ పోడు పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ సంక్లేష్ట పథకాలు పొందటానికి అవకాశం కల్పించ గలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జి వెంకట్ రమణ గ్రామస్తులు జి శంకర్ టి.దిన్నమ్మి టి. లక్ష్మి జి.శాంతి ప్రియ జి. నీలమ్మ శివ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో పరిసరాలు - పరిశుభ్రత స్పెషల్ డ్రైవ్

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రం బుచ్చయ్యపేట గ్రామ పంచాయతీలో బుచ్చయ్యపేట మండల అభివృద్ధి అధికారి వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా స్వర్ణంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బుచ్చయ్యపేట గ్రామం పంచాయతీ లో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. పరసరాలు పరిశుభ్రత, పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వర్ణంధ్ర - స్వచ్ఛఆంధ్ర పై అధికారులు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్యాలు రాకుండా ఆరోగ్యంగా ఉండగలమని ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం విడచి పరిసరాలు పరిశుభ్రత పై

శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి విజయలక్ష్మి, ఏపీఓ రాజబాబు, ఏపీఓ వరహాలుబాబు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విమ్స్‌లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం పరిసరాలను వైద్యులు, సిబ్బంది శుభ్రత చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద కార్య క్రమాన్ని విమ్స్లో నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు.. విమ్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను ప్లాస్టిక్ ను సిబ్బందితో కలిసి శుభ్రత చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు ఆస్పత్రి మొత్తం పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు.. ఈనెల ప్లాస్టిక్ వినియోగం నిషేధించటం అనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన మానవజాతి తో పాటు జీవరాశులకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి కాగితం కవర్లు.. గోని సంచులు... క్లాత్ తో తయారు చేసిన సంచులు వినియోగించాలన్నారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే వైద్యులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా.. పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో విమ్స్ డివ్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఏ ఓ భాజిత్,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా

శ్రద్ధా కపూర్‌తో పోలిక.. నాకొక ప్రశంస: యువ నటి

'లాపతా లేడీస్'తో ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు యువ నటి నితాన్షీ గోయల్. ఇందులో ఆమె ఫూల్ కుమారీ పాత్ర పోషించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నితాన్షీ కొంతమంది నెటిజన్లు తనని శ్రద్ధాకపూర్‌తో పోల్చి చూస్తున్నారని అన్నారు. అందుకు తాను ఏమాత్రం బాధ పడటం లేదన్నారు. నిజం చెప్పాలంటే అదొక ప్రశంస అని తెలిపారు.

"లాపతా లేడీస్' నా జీవితాన్ని ఎంతో మార్చేసింది. ఆ సినిమా విడుదలయ్యాక నేను ఎక్కడికి వెళ్లినా అందరూ నన్ను ఫూల్ అనే పిలుస్తున్నారు. అందుకు నాకెంతో సంతోషంగా అనిపిస్తుంది. సోషల్‌మీడియాలోనూ నన్ను ఫాలో అయ్యేవారి సంఖ్య పెరిగింది. ఇటీవల నేను షేర్ చేసిన ఫొటోలు కొన్నింటికి పలువురు నెటిజన్ల నుంచి విభిన్నమైన రియాక్షన్స్ వచ్చాయి. ముఖ్యంగా కొన్ని ఫొటోల్లో నేను శ్రద్ధాకపూర్‌లా ఉన్నానని పలువురు అన్నారు. అది నన్ను ఏమాత్రం బాధ పెట్టలేదు. అలాంటి కామెంట్స్ చూసి నేనెంతో మురిసిపోయాను. అది నాకొక ప్రశంస. ఆమెకు నేనొక వీరాభిమానిని. ఆమె మాదిరిగా నేను కూడా కెరీర్‌లో రాణించాలి. ఆమె డ్యాన్స్ నాతెలో నచ్చుతుంది. ఆమె డ్యాన్స్ చేసిన 'ఏబీసీడీ 2'లో సన్ సాథియా పాట మా ఇంట్లో ఎప్పుడూ ప్లే అవుతూనే ఉంటుంది. ఆమె వేసిన స్టెప్పులను నేను కూడా నేర్చుకుంటున్నా" అని తెలిపారు.

యూకే టాప్ 50 ఏషియన్ సెలబ్రిటీల జాబితాలో దోటు దక్కించుకోవడంపై స్పందిస్తూ.. "అమితాబ్ బచ్చన్, ప్రియాంకా చోప్రా వంటి ఎంతోమంది అగ్ర తారలతోపాటు ఆ జాబితాలో దోటు దక్కించుకోవడం నిజంగా అదృష్టం. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఇది గర్వంగా ఉంది. నాలో స్ఫూర్తి నింపింది. కెరీర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసింది" అని అన్నారు. 17 ఏళ్లకే ఇండస్ట్రీలో వచ్చినందుకు ఏమీ ఇబ్బంది పడటం లేదన్నారు. సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలను ఇప్పటినుంచే తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. భవిష్యత్తులో మరెన్నో విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉందని చెప్పారు.

నా పాటలు చాలామంది కాపీ కొట్టారు: దేవీశ్రీ ప్రసాద్

బుజ్జితల్లీ అంటూ 'తండేల్'తో మరో మ్యూజికల్ హిట్ అందుకున్నారు దేవీశ్రీ ప్రసాద్. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో 'దేవీ' సినిమా తర్వాత ఏడాది పాటు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అలాగే ట్యూన్‌ను కాపీ చేయడం.. ట్యూన్‌ని విని ఇన్‌స్పైర్ కావడం రెండూ వేర్వేరు అన్నారు.

"నేను వర్క్ చేసిన దర్శకులందరూ నా అభిప్రాయాలను గౌరవిస్తారు. 'ఉప్పెన' సినిమా కథ విన్నాక మొదట 'నీ కన్ను నీలి సముద్రం..' పాటకు ట్యూన్ చేశాను. సుకుమార్ ఆ ట్యూన్ విని అసూయగా ఉందన్నారు. 'బుచ్చిబాబు నా శిష్యుడు కాబట్టి ఈ ట్యూన్ తనకు ఇస్తున్నాను. లేదంటే నా సినిమాలో పెట్టేసేవాడిని' అన్నారు. అదే నాకు దక్కిన అతిపెద్ద ప్రశంస అనుకున్నాను. దర్శకుడు కథ చెప్పేటప్పుడు ఆడియన్స్‌లా వింటాను. అదే సినిమాలో జలజల జలపాతం.. సాంగ్ బుచ్చిబాబు విని 'నా సినిమా నాకంటే మీకే బాగా అర్థమైంది' అన్నారు. ఇలాంటి కామెంట్స్‌నే నేను ప్రశంసల్లా తీసుకుంటాను. సుకుమార్‌కు లిరిక్స్ మీద పట్టు ఉంటుంది. 'పుష్ప2'లో జాతర పాటను 10 నిమిషాల్లో చేశాం. సూసేకీ పాట విని సుకుమార్, చంద్రబోస్ ఇద్దరూ డాన్స్ చేశారు' అని చెప్పారు.

"ఒక ట్యూన్‌ని కాపీ కొట్టడం.. దాన్ని విని ఇన్‌స్పైర్ అవ్వడం రెండూ వేరువేరు. ఒక పాటను విని స్ఫూర్తి పొందడం అంటే.. అలాంటి పాటను మరో దాన్ని చేయడం. అంతేకానీ కాపీ కొట్టడం కాదు. నా పాటలను చాలామంది కాపీ కొట్టి విమర్శలు చూసి ఇన్‌స్పైర్ అయ్యామంది అన్నారు. నేను కాపీ కొట్టాను.. రీమేక్స్ చేయను. ఇప్పటివరకూ నేను ఏ సినిమాకు రీమేక్ చేయలేదు. 'గద్దలకొండ గణేష్' సినిమాలో ఒకపాట రీమేక్ చేయాలన్నారు. దీంతో ఆ సినిమాను వదిలేశాను. హరీశ్ శంకర్ దాన్ని చాలా పాజిటివ్‌గా తీసుకున్నారు. అది ఆయన గొప్పతనం" అని దేవీశ్రీ ప్రసాద్ అన్నారు.

'రాబిన్‌హుడ్' నుంచి డేవిడ్ వార్నర్ లుక్ రిలీజ్



వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ హీరోగా నటించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. శ్రీలీల కథానాయిక. మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అతిథి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రచారంలో భాగంగా టీమ్ ఈ సినిమాలోని వార్నర్ లుకను రిలీజ్ చేసింది. ప్రస్తుతం ఆ లుక్ అటు క్రికెట్ అభిమానులను, ఇటు సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది.

వార్నర్ ఫొటో షేర్ చేసిన టీమ్ అతడికి ఇండస్ట్రీలోకి స్వాగతం పలికింది. 'ప్రమ్ బౌండరీ టూ బాక్సాఫీస్' అంటూ వార్నర్‌కు వెల్‌కమ్ చెప్పింది. ఇక ఈ సినిమా ప్రచారంలోనూ వార్నర్ పాల్గొంటారని ఇటీవల వెంకీ కుడుముల వెల్లడించారు. పలువురు తెలుగు సినిమా హీరోల స్టైల్‌ను అనుకరిస్తూ డేవిడ్ వార్నర్ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి.. 'బాహుబలి', 'పుష్ప', 'డీజే టిల్లు' లాంటి ఫేమస్ క్యారెక్టర్లలో ఆయన ఫన్నీ వీడియోలు చేసి సినీ ప్రియులకు కూడా చేరువయ్యారు. ఇప్పుడు 'రాబిన్ హుడ్'తో తెరపై సందడి చేయనున్నారు.

'భీష్మ' తర్వాత నితిన్ - వెంకీ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రమే 'రాబిన్‌హుడ్'. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. అన్ని ప్రముఖ నగరాల్లోనూ మీడియా సమావేశాలను నిర్వహిస్తోంది.

యాక్టింగ్‌లోనే కంటిన్యూ కావాలని అప్పుడు నిర్ణయించుకున్నా: విజయ్ దేవరకొండ



నాని హీరోగా విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించిన చిత్రం 'ఎవడే సుబ్రమణ్యం'. మళవికా నాయర్ కథానాయిక. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా విడుదలై ఈ ఏడాదితో పదేళ్లు అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల చిత్రబృందం రీయూనియన్ నిర్వహించింది. పలువురు పాల్గొన్న నాని, విజయ్ దేవరకొండతోపాటు ఇతర బృందం సినిమాకు సంబంధించిన ఎన్నో విశేషాలను నెమరు వేసుకున్నారు. సినిమాలోని ఓ కీలక సన్నివేశాన్ని ఉద్దేశించి విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "నేను రుషి.. నాని సుబ్బు పాత్రలో ఒదిగిపోయి ఈ సీన్ పూర్తి చేశాం. యాక్టింగ్‌లోనే కొనసాగాలని ఈ సీన్‌లోనే నేను నిర్ణయించుకున్నా" అని తెలిపారు. ప్రస్తుతం ఈవీడియో నెటిజన్ల దృష్టిని విశేషంగా ఆకట్టుకుంటోంది. మార్చి 21న ఈసినిమా రీ రిలీజ్ కానున్న విషయం తెలిసిందే.

క్రీడా సమాచారమ్

మతోన్మాదంతో మాట్లాడితే అబద్ధాలు నిజాలైపోవు

పాక్‌ను ఎండగట్టిన భారత్

యునైటెడ్ నేషన్స్: పాక్‌ది మతోన్మాద మనస్తత్వమని భారత్ దుయ్యబట్టింది. పదేపదే చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజాలైపోవని హెచ్చరించింది. అంతర్జాతీయ వేదికగా భారత్‌పై నిందలేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. సంబంధం లేని అంశాల్లోకి జమ్మూకశ్మీర్ ప్రస్తావనను తీసుకొచ్చిన దాయాది కి న్యూఢిల్లీ గట్టిగా బదులిచ్చింది. ఆ దేశానిది మతోన్మాద మనస్తత్వం అని దుయ్యబట్టింది. ఇలాంటి వ్యాఖ్యలతో అబద్ధాలను నిజం చేయలేరని, సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని చురకలంటించింది.

అంతర్జాతీయ ఇస్లామోఫోబియా నిర్మూలన దినం సందర్భంగా బక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఓ సమావేశం నిర్వహించారు. ఇందులో పాకిస్థాన్ ప్రతినిధి, ఆ దేశ విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి తెహ్‌మినా జంజువా మాట్లాడుతూ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ పాక్ తీరును ఎండగట్టారు.

"అలవాటు మారిరిగానే భారత కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌పై పాక్ ప్రతినిధి అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు. ఇలా పదే పదే అవాస్తవాలు చెప్పినంత మాత్రాన.. వారి వాదన నిజమైపోదు. ఈ వ్యాఖ్యలతో వారు చేస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. ఆ దేశ మతోన్మాద మనస్తత్వం ఏంటో అందరికీ తెలుసు. ఇలాంటి కుటిల ప్రయత్నాలు జమ్మూకశ్మీర్ వాస్తవ అంశాలను ఎన్నటికీ మార్చలేవు. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే" అని హరీశ్ స్పష్టంచేశారు. భారత్ వైవిధ్యత, బహుళత్వాన్ని గౌరవిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో మత వివక్ష ఎక్కడున్నా న్యూఢిల్లీ తన వాదనను వినిపిస్తుందని వ్యాఖ్యానించారు.

ఇటీవల కూడా భారత్‌పై పాక్ నోరుపారేసుకున్న సంగతి తెలిసిందే. బలూచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై ఆ దేశ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్‌ఖత్ అలీఖాన్ మాట్లాడుతూ.. న్యూఢిల్లీపై నిందలు వేశారు. దీనిపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. ఉగ్రవాదానికి మూలం ఎక్కడుందో యావత్ ప్రపంచానికి తెలుసని దాయాదిని దుయ్యబట్టింది. అంతర్గత సమస్యలు, వైఫల్యాలకు ఇతరులను నిందించేబదులు పాకిస్థాన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికింది.

ప్రతిఒక్కరినీ సమానంగా చూస్తాం

ఆర్సీబీ కోచ్ డీకే

ఇంటర్నెట్ డెస్క్: భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ సరికొత్త పాత్ర పోషించేందుకు సిద్ధమైపోయాడు. మొన్నటివరకు ఆ జట్టులో ఆటగాడిగా కొనసాగిన దినేశ్ కార్తిక్.. ఇక నుంచి కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రధాన కోచ్‌గా డీకే వచ్చాడు. ఈ క్రమంలో తమ జట్టు ప్రదర్శనపై ఓ ఆంగ్ల ఛానల్‌తో డీకే ప్రత్యేకంగా మాట్లాడాడు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆర్సీబీ విజేతగా నిలవలేకపోయింది. యువ ఆటగాడు రజత్ పటీదార్‌కు నాయకత్వం అప్పగించిన సంగతి తెలిసిందే.

"ప్లేయర్‌గా జట్టులో ఎవరిదైనా లగ్గేజ్ లైఫ్‌స్టైల్. సాయం చేయడానికి చుట్టూ ఉంటారు. అదే కోచ్‌గా ఉంటే మాత్రం మనమే సెల్ఫ్ సర్వీస్ చేసుకోవాలి. అక్కడున్న వారికీ సర్వ్ చేయాలి. నేను ఇప్పుడు ఆ బాధ్యతల్లోకి వచ్చా. ఇప్పటివరకు నేను చేసిన వాటికి భిన్నమైన పాత్ర ఇది. మైగా వేలం నుంచే జట్టుకు సంబంధించి సన్నద్ధతపై అవగాహన తెచ్చుకున్నా బ్యాటింగ్, బౌలింగ్ విభాగంపై దృష్టిసారించా. ఇప్పుడీ జట్టును చూస్తుంటే బాగుంది. పేపర్ మీద ఇతర జట్లూ మంచిగానే కనిపిస్తున్నాయి. అయితే, మైదానంలో ఎవరు బాగా ఆడితే వారిదే విజయం. ఆర్సీబీలో స్వదేశీ, విదేశీ ప్లేయర్లందరినీ సమానంగా చూస్తాం. క్లిష్ట పరిస్థితుల్లో వారు ఎలాంటి పాత్ర పోషించాలనేది చెబుతాం" అని డీకే వెల్లడించాడు.

ఒలింపిక్స్ నిర్వహణ అంశంపై..

"ఇప్పుడు భారత్ సూపర్ పవర్‌గా ఎదుగుతోంది. ఆర్థికంగానూ చేగంగా వృద్ధి చెందుతోన్న దేశం. దేశంలోకి భారీగా ఎంఎన్‌సీలు వచ్చాయి. పారిశ్రామికరంగానూ అభివృద్ధి చెందడానికి కావాల్సినంత భూమి, వనరులు మనకున్నాయి. ఇప్పుడు క్రీడలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయి. గతంలో మౌలిక వసతులు కూడా సరిగ్గా ఉండేవి కావు. ఇప్పుడు మాత్రం ప్రతి క్రీడకు తగినట్లుగా మౌలిక సదుపాయాల్లో మార్పులు వచ్చాయి. ఒలింపిక్స్ 2036 నిర్వహణ కోసం మనమంతా సిద్ధమని భావిస్తున్నా" అని డీకే తెలిపాడు.

బుమ్రాను జడ్జ్ చేయడంలో విఫలమయ్యా

ఆసీస్ క్రికెటర్

ఇంటర్నెట్ డెస్క్: గతేడాది జరిగిన బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా టాప్ వికెట్ టేకర్‌గా నిలిచినా సిరీస్‌ను మాత్రం ఆసీస్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ జట్టు ఓపెనర్ నాథన్ మెక్‌స్వీనేని మూడు టెస్టుల్లో 4 సార్లు బుమ్రానే ఔట్ చేశాడు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో బుమ్రాపై ప్రశంసల వర్షం కురిపించిన మెక్‌స్వీనీ.. భారత పేసర్‌ను అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమైనట్లు పేర్కొన్నాడు.

"బీబీటీలో మాకు బుమ్రా నుంచి చాలా సవాల్ ఎదురైంది. అతడొక అద్భుతమైన బౌలర్. నేను అతడి బౌలింగ్‌ను అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యా. అంతకుముందు ఎప్పుడూ బుమ్రాను ఎదుర్కోకపోవడమూ దీనికి కారణం. బంతిని సరైన ప్రాంతంలో సంధిస్తే ఫలితం ఎలా వస్తుందో అతడి బౌలింగ్‌ను చూస్తే అర్థమైపోతుంది. కేవలం నేనొక్కడిని మాత్రమే కాదు.. మా జట్టులోని ఇతర ఆటగాళ్లూ బుమ్రాపై ఆధిక్యం ప్రదర్శించలేకపోయారు. నాకు అదికాస్త ఆత్మవిశ్వాసం ఇచ్చింది. నన్ను మాత్రమే కాకుండా జట్టునంతా అతడు టార్గెట్ చేశాడు" అని మెక్‌స్వీనే వ్యాఖ్యానించాడు.

సంజనా స్పెషల్ పోస్టు..

జస్‌ప్రీత్ బుమ్రా, క్రికెట్ వ్యాఖ్యాత సంజనా గణేశన్ నాలుగో వివాహ వార్షికోత్సవం ఇవాళ. ఈక్రమంలో సంజనా సోషల్ మీడియా వేదికగా పోస్టు షేర్ చేసింది. "నువ్వు ఉంటే నా గుండె కొట్టుకుంటుంది. నువ్వు ఉంటే ఊపిరి పీల్చుకోగలను. నువ్వు లేకపోతే ఇంట్లో ఉన్నట్లు కూడా అనిపించదు. నువ్వుంటే భయమే ఉండదు" అని వ్యాఖ్యలను జోడించింది. సంజనా గణేశన్‌ను బుమ్రా 2021లో వివాహం చేసుకున్నాడు. వీరిద్దరికీ 2023లో కుమారుడు అంగద్ జన్మించాడు.

కులగణనపై బీఎస్పీ అధినేత్రి మాయావతి కీలక సూచన

- దేశంలో కులగణన చేయాలని ఎన్డీయే ప్రభుత్వానికి డిమాండ్
- కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్న మాయావతి
- సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని వ్యాఖ్య

దేశంలో కులగణన చేపట్టాలని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసిన ఆమె కులగణన చేయాలని పునరుద్ఘాటించారు.

సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం దీనిని విస్మరించకూడదని పేర్కొన్నారు. కులగణన చేయకుంటే అది సుపరిపాలన కాబోదని ఆమె రాసుకొచ్చారు. కులగణన చేయకపోవడంపై ఒక పార్లమెంటరీ కమిటీ కూడా అసంతృప్తిని వ్యక్తం చేసిందని గుర్తు చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో 80 శాతం మంది బహుజనులు ఉన్నారని, ఇలాంటి వోట్ల కులగణన చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో మాయావతి తనను తాను ఉక్కు మహిళగా పేర్కొన్నారు. ఉక్కు మహిళ నాయకత్వంలోనే బీఎస్పీ మాటల కంటే చేతలకు ఎంతటి విలువను ఇస్తుందో ఉత్తరప్రదేశ్ ప్రజలకు తెలుసని అన్నారు.

వైజాగ్ ఆటో ఎక్స్‌పో ప్రారంభం

- ప్రారంభించిన సింబయాసిస్ గ్రూప్ చైర్మన్ ఓ. నరేష్ కుమార్.
- కొలువుతీరిన కొత్త మోడల్ కార్లు, బైకులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖ సాగర తీరాన వైజాగ్ ఆటో ఎక్స్ పో ప్రారంభమైంది. సింబియాసిస్ టెక్నాలజీస్ గ్రూప్ చైర్మన్ ఓ. నరేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. బీచ్ రోడ్ లో గల సీఎంఆర్ విష్ణుప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా పార్కింగ్ స్థలంలో రెండు రోజులపాటు జరగనున్న ఈ ఎక్స్పోను ప్రారంభించి కొత్తగా కొలువుతీరిన పలు బ్రాండ్ల కార్లు, బైకులు స్వీకరణ సందర్భంగా. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రేస్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ గత పది ఏళ్లుగా విశాఖపట్నంలో ఈ ఆటో ఎక్స్పోను నీజనల్ గా నిర్వహించడం అభినందనీయమన్నారు. ముంబై, ఢిల్లీ, కలకత్తా, బెంగళూరు వంటి మహానగరాల్లో జరిగే ఈ ఆటో ఎక్స్పోలను విశాఖకు పరిచయం చేసిన రేస్ ఎంటర్టైన్మెంట్ కంపెనీ సొంత కారు కలను నిజం చేసుకోవాలని అనుకునే వారికి అనుకూలంగా ఈ ఎక్స్పోను చేపట్టడం మంచి పరిణామం అన్నారు. ఆర్థిక సంవత్సరాంతపు ఆఫర్లలో భాగంగా అన్ని బైకులు కార్లు కంపెనీలు తమ ఉత్పత్తులను ఈ ఎక్స్పోలో ఉంచడం మూలంగా ఒకే చోట అన్ని కంపెనీల ఉత్పత్తులు, వారు ఇచ్చే స్పెషల్ ఆఫర్లు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. మనకు నచ్చిన బడ్జెట్లో ఏ వాహనం వస్తుందో తెలుసుకొని కొనుగోలు చేయడానికి వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏపీ టూరిజం ఫారం అధ్యక్షుడు కన్నుగంటి విజయ మోహన్, రేస్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ పలు ఆటోమొబైల్ కంపెనీల జిఎంలు, సీతంవేలు పాల్గొన్నారు.

విశాఖ అబ్బాయి.. విదేశీ అమ్మాయి

ఎల్లలు దాటిన ప్రేమ.. హిందూ సాంప్రదాయంలో ఘనంగా వివాహం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ప్రేమకు.. ఎల్లలు, జాతి, మతం, కులం, దేశం, హద్దులు అనేవి ఉండవని నిరూపించారు ఈ ప్రేమికులు. ఇష్టాలు, అభిరుచులు కలవటంతో.. విశాఖ అబ్బాయి, ఫిలిప్పీన్స్ అమ్మాయి పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. విశాఖపట్నానికి చెందిన సబ్బవరపు శివ వరప్రసాద్, అరుణ కుమారి దంపతుల కుమారుడు పవన్ కుమార్ ఉద్యోగ రీత్యా కెనడాలో ఉంటున్నారు . ఫిలిప్పీన్స్‌కు చెందిన కైజా గ్రేస్ అనే యువతి కూడా అక్కడే సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తోంది. ఇరువురు మనసులు కలిసాయి. అది కాస్త పెళ్లికి దారి తీసింది. ఇరువైపు తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. ఇక అడ్డేముంది.. ధూంధాంగ పెళ్లి బాజాలు మోగాయి. విశాఖ మారియట్ హోటల్లో శనివారం హిందూ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా వివాహం జరిగింది. పెండ్లి కుమార్తె తరఫున ఆమె తల్లి, బంధువులు హాజరయ్యారు. పెళ్లి కుమారుడి తరఫున తల్లిదండ్రులతో పాటు బంధు, మిత్రులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ॐ

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్
విశాఖ మహానగర్

మహానగర్ సాంఘిక్
ఆహ్వాన పత్రం

ఆత్మీయ స్వయంసేవక బంధూ ! నమస్తే ....

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 99 సం||లు పూర్తిచేసుకొని శతవసంతములోకి (100 సం||లు) అడుగుపెడుతున్న శుభసందర్భముగా మన విశాఖ మహానగరంలో సాంఘిక్ నిర్వహించుకోవడం జరుగుతుంది. కనుక స్వయంసేవకులు అందరూ గణవేష్ (సంఘ యూనిఫామ్) సమకూర్చుకొని సాంఘిక్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

తేది : 16 మార్చి 2025, ఆదివారం
సమయం : సా॥ 4.00గం||లకు
స్థలం : పోర్టు స్టేడియం, అక్కయ్యపాలెం
ప్రధాన వక్త : శ్రీ మూలపాటి శ్రీనివాస్ రెడ్డి ,
ఆర్.ఎస్.ఎస్., ప్రాంత సహ కార్యవాహ

సూచనలు : -
1.15 సం||లు పైబడినవారు
2. పూర్వగణవేష్ (పొడుగు చేతుల తెల్ల చొక్క, బెల్ట్, టోపి, ఖాకి ఫ్యాంట్, పదవేష్, సాక్సు) తో పాల్గొనవలెను.
3. కార్యక్రమానికి 4 గం||ల తరువాత అనుమతి లేదు.
4. సంఘసాహిత్యం అందుబాటులో ఉంటుంది.

భవదీయ
పి.వి. నారాయణరావు
మహానగర్ సంఘచాలక్

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.